కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 5 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 277 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

ష్యూరిటీలపై సంతకం చేసిన బన్నీ

హైదరాబాద్ జనవరి 4 (నిఘా న్యూస్): బెయిల్ మంజూరు కావడంతో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయి పూచీకత్తు సమర్పించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ ..మిగతా 2లో

గేమ్‌ఛేంజర్ ఆరు బెనిఫిట్ షోలకు అనుమతి

టిక్కెట్ ధరలు పెంచుతూ ప్రభుత్వం ఆదేశం 2

సాగుచేసిన ప్రతి ఎకరాకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

ఎకరాకు ఏడాదికి 12 వేలు అందజేత

- భూమిలేని రైతులకు సైతం ఏడాదికి 12 వేల సాయం
- ఈనెల 26వ తేదీ నుండి అమలు

హైదరాబాద్ జనవరి 4(నిఘా న్యూస్): తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లూ,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ..మిగతా 2లో

దేశంలో ఐదు శాతానికి...

తగ్గిన పేదరికం

- 26 శాతం ఉన్న పేదరికాన్ని తమ పాలనలో ఐదు శాతానికి తగ్గించాము
- పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు
- టెలి మెడిసిన్ సౌకర్యాన్ని పొందుతున్న గ్రామాలు
- డిజిటల్ టెక్నాలజీతో గ్రామాలకు అందుతున్న వైద్య సేవలు
- అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు సమాన హక్కులు
- గ్రామీణ భారత మహోత్సవంలో ప్రధాని మోడీ

గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు

న్యూఢిల్లీ జనవరి 4(నిఘా న్యూస్): వెనకబడిన వర్గాల్కెన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల ..మిగతా 2లో

పోలవరంతో భద్రాచలానికి ముప్పు

పోలవరంపై ఐఐటి హైదరాబాద్ బృందం అధ్యయనం

బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు

గోదావరి బోర్డుకు ఫిర్యాదు చేయాలని సీఎం సూచన

ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్ జనవరి 4 (నిఘా న్యూస్): పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని, ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ..మిగతా 2లో

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్

అమరావతి జనవరి 4 (నిఘా న్యూస్): విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ముందుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన మంత్రి లోకేశ్.. తరగతి గదులు, కెమిస్ట్రీ ల్యాబ్ పరిశీలించారు. అనంతరం క్లాస్ రూముల్లో విద్యార్థినిలతో కాసేపు ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు భోజనం అందించాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు నేటి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు ..మిగతా 2లో

రాజకీయాలకు దూరంగా ఉండండి

ఇంటర్ విద్యార్థులకు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి 2

ఆర్కే బీచ్‌లో నౌకా దళం వాయు విన్యాసాలు

తిలకించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాఖపట్నం జనవరి 4 (నిఘా న్యూస్): 'నేవీ డే' సందర్భంగా విశాఖలోని ఆర్కే బీచ్‌లో భారత నౌకాదళ వాయువిభాగం విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. విన్యాసాల్లో భాగంగా భారత నౌకాదళ పాటవం, పరాక్రమం ప్రదర్శించారు. దాదాపు 8వేల అడుగుల ఎత్తు నుంచి పారాచ్యూట్ సాయంతో జాతీయ జెండా, నేవీ జెండాను ఎగురవేసి ఆహూతులను ఆశ్చర్యపర్చారు. సాగర తీరంలో యుద్ధ విమానాలు, నౌకలు, హెలికాప్టర్లు, ట్యాంకర్లు సందడి చేశాయి. ఉగ్రవాదుల నుంచి బంధీలను రక్షించే క్రమంలో యుద్ధ విన్యాసాలు, సముద్రంలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ల సాయంతో రక్షించే విధానం ప్రదర్శించిన తీరు సందర్శకులను ఆకట్టుకుంది. సముద్రంలో బంకర్ పేలుళ్లు అబ్బుర పరిచాయి. నేవీ డే విన్యాసాలను తిలకించేందుకు వచ్చిన నగర వాసులతో సాగర తీరం జనసంద్రంగా మారింది.

త్వరలో అంతరించనున్న తెలుగు భాష!

డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలి 2

ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన

తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి

పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు

ఆరుగురి మృతి

చెన్నై జనవరి 4 (నిఘా న్యూస్): తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో భారీ పేలుడు సంభవించింది. సత్తూర్ సమీపంలోని పటాకుల ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పటాకుల పేలుడు ధాటికి కార్మికులు కొన్ని మీటర్ల దూరం ఎగరిపడ్డారు. సమీపంలోని ఆరు ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు ..మిగతా 2లో

రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి

కాళేశ్వరంపై కాంగ్రెస్ ఎంత విషం చిమ్మినా నేడు నగర దాహార్తిని తీరుస్తుంది 2

తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

ప్రతి సోమవారం... బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం 2

సాగుచేసిన ప్రతి ఎకరాకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

మొదటి పేజీ తరువాయి...

ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు

ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

దేశంలో ఐదు శాతానికి... తగ్గిన పేదరికం

మొదటి పేజీ తరువాయి...

గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యం గా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసు కుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోడీ పేర్కొన్నారు.

గేమ్‌ఛేంజర్ ఆరు బెనిఫిట్ షోలకు అనుమతి

అమరావతి జనవరి 4(నిఘా న్యూస్): రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్' కియారా అడ్వాణీ కథానాయిక. దిల్ రాజు నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం టికెట్ ధరల పెంపుతో పాటు, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇచ్చింది. అర్ధరాత్రి ఒంటి గంట బెనిఫిట్ షో టికెట్ ధరను రూ.600 నిర్ణయించారు. అలాగే, జనవరి 10న ఆరు షోలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉదయం 4 గంటలకు ప్రత్యేక షో నిర్వహించేందుకూ అనుమతి ఇచ్చారు. మల్టీ ప్లెక్స్‌లో అదనంగా రూ.175 (జీఎస్టీతో కలిపి), సింగిల్ థియేటర్లలో రూ.135 (జీఎస్టీతో కలిపి) వరకూ టికెట్ పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. జనవరి 11 తేదీ నుంచి 23 తేదీ వరకూ ఇవే ధరలతో ఐదు షోలకే అనుమతి ఇస్తున్నట్లు పేర్కొంది. డిసెంబరులో విడుదలైన 'పుష్ప2' టికెట్ ధరలను భారీగా పెంచుకునేందుకు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. ముందురోజు రాత్రి 9.30 గంటల షోకు టికెట్ ధరపై రూ.800 పెంచగా, పన్నులతో కలిపి రూ.1000 దాటిపోయింది. మల్టీప్లెక్స్‌లలో ఈ ధర ఏకంగా రూ.1200లకు చేరింది. సంధ్య థియేటర్ ఘటన తదనంతర పరిణామాల నేపథ్యంలో ఈసారి ఏపీ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించింది. ప్రీమియర్ షోలు లేకుండా జాగ్రత్త పడింది. అగ్ర కథానాయకుల సినిమాలు విడుదలైనప్పుడు అర్ధరాత్రి ఒంటి గంట బెనిఫిట్ షోకు అనుమతి ఇస్తూ వస్తున్నారు. ఈసారి కూడా ఏపీ ప్రభుత్వం అదే దారిలో నడిచింది. 'పుష్ప2'తో పోలిస్తే, 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరలను కాస్త అందుబాటులోనే ఉంచింది. జనవరి 11 నుంచి 23 వరకూ అంటే దాదాపు 13 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండటంతో పాటు, ఐదు షోల ప్రదర్శనకు అనుమతి ఇవ్వడం వసూళ్లపరంగా సినిమాకు మేలు చేసే అంశం. ప్రస్తుతం టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అందరి దృష్టి తెలంగాణ ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే పడింది. రాబోయే సినిమాల బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఉండదని ప్రభుత్వ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో సంక్రాంతి సినిమాలపై ఏ నిర్ణయం తీసుకుంటారనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

మొదటి పేజీ తరువాయి...

చేసేందుకు శ్రీకారం చుట్టారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కళాశాలల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. అయితే డొక్కా సీతక్క మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నిలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ "విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైన దశ అన్నారు. మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు ఇప్పటి నుంచే దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వాతావరణం మీ పరిసరాల్లో ఎక్కడ కనిపించినా వెంటనే ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మీరంతా బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. మీలో ఒకడిగా నన్నూ భావించి ఏం చేస్తే బాగుంటుందో సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నేడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. దీని కోసం ఈ ఏడాదికి రూ. 29.39 కోట్లు విడుదల చేయగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 85.84 కోట్ల నిధులు కేటాయించారు. విద్యార్థులను చదువు వైపు మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు భోజనం అందించింది. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దాన్ని రద్దు చేసింది. అమ్మఒడి ఇస్తున్నామనే వంకతో వారికి భోజనం దూరం చేసింది. అయితే నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో అనేక మంది విద్యార్థులు తమకు మళ్లీ ఈ పథకాన్ని అమలు చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హామీ ఇచ్చిన లోకేశ్ అధికారంలోకి రాగానే పథకం అమలుకు జీవో జారీ అయ్యేలా కృషి చేశారు.

రాజకీయాలకు దూరంగా ఉండండి

విజయవాడ జనవరి4(నిఘా న్యూస్): విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కెరీర్ లక్ష్యంగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఏపీలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని, మంచి ఉద్యోగం వస్తే మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. 'మంగళగిరిలో 2019లో నేను ఓడిపోయాను. కానీ పట్టుదలతో పరిశ్రమించి రికార్డుస్థాయి మెజారిటీతో గెలిచాను. జీవితంలో గెలుపు ఓటములు సహజం. పరీక్షలు తప్పినందుకే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. విద్యార్థులు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. అందుకే ప్రముఖుల పేర్లతో పథకాలు ప్రారంభించాం. సమానత్వం విద్యార్థి దశ నుంచే ప్రారంభం కావాలి. పుస్తకాల్లో ఆటలకు పురుషుల బొమ్మలు, ఇంటి పనులకు బాలికల బొమ్మలు ఉన్నాయి. పాఠ్య పుస్తకాల్లో ఈ అసమానతలను తొలగించాలని అదేశించానని లోకేశ్ తెలిపారు.

ప్రతి సోమవారం... బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

హైదరాబాద్ జనవరి 4(నిఘా న్యూస్): ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో

రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఐదు అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

పోలవరంతో భద్రాచలానికి ముప్పు

మొదటి పేజీ తరువాయి...

సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి

కాళేశ్వరంపై కాంగ్రెస్ ఎంత విషం చిమ్మినా నేడు నగర దాహార్తిని తీరుస్తుంది
తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ జనవరి 4 (నిఘా న్యూస్): అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాకులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది.

ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత విషం చిమ్మినా, తెలంగాణ దాహం తీరుస్తోంది మన కాళేశ్వరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లన్నసాగర్ వద్దని నిరాహార దీక్షలు మీరు చేసినా నేడు మహనగర దాహార్తి తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసినా, తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాకమ్మ కథలు చెప్పావు. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని అబద్ధపు ప్రచారాలు చేశారు. అధికారం కోసం కాళేశ్వరాన్ని నిందించినా, నేడు ప్రజల దాహార్తి తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరం అయిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

త్వరలో అంతరించనున్న తెలుగు భాష!

హైదరాబాద్ జనవరి 4 (నిఘా న్యూస్): మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృ భాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగా యి.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడా రు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదన లు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావి తరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభి వృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు

మొదటి పేజీ తరువాయి...

చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ముగ్గురి మృతదేహాలను వెలికి తీశామన్నారు. కాగా, గతేడాది అక్టోబర్‌లో కూడా తిరువూరు జిల్లాలోని ఓ పటాకుల గోడౌన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. వారిలో 9 నెలల చిన్నారి కూడా ఉన్నది. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు ధాటికి 10 ఇండ్లకుపైగా ధ్వంస మయ్యాయి. పేలుడు శబ్దానికి ప్రజలు భయంతో పరుగులు తీశారు.

ప్రతి సోమవారం బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

హైదరాబాద్ జనవరి 4(నిఘా న్యూస్): ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఐదు అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

కళాశాలలో డొక్కా సీతమ్మ భోజనం ప్రారంభం

ప్రతి పేద వాడి ఆకలి తీర్చిన సీతమ్మ
పేదల కష్టాలను తీర్చడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం

జీలుగుమిల్లి జనవరి 4 (నిఘా న్యూస్): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గని కళాశాల సమావేశ ప్రదేశంలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ చిత్ర పటానికి పుల మాల వేసి నివాళాలు అర్పించారు. కళాశాల విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ కళాశాలలో చదువు కుంటున్న ప్రతి ఒక్క పేద విద్యార్థికి నాణ్యమైన ఆహారాన్ని అందించి, వారి ఆకలిని తీర్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని అన్నారు. అలాగే కళాశాలలో వున్న విద్యార్థులకు వాలీబాల్ క్రికెట్ కిట్లు మహిళా విద్యార్థులకు క్రీడా పరికరాలను బహుమతిగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి దశ నుండె అప్రమత్తంగా ఉండాలని బాధక ద్రవ్యాలకు అసాంఘిక క

చర్లపల్లి టెర్మినల్స్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

ఉప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): చర్లపల్లి టర్మినల్ ను ఈనెల 6న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్నారు. ప్రారంభించనున్నారు. కేంద్ర మంత్రులు పాల్గొనే ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని కోరుతూ రైల్వే అధికారులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందించారు. కాగా రూ.430 కోట్లతో చర్లపల్లి టెర్మినల్ను ఆధ్యాధునికంగా నిర్మించిన విషయం తెలిసిందే.

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

మనోహరాబాద్, జనవరి 4 (నిఘా న్యూస్): కఠోరమైన నియమ నిబంధనలతో మండల దీక్ష పూర్తి చేసుకొని శనివారం జగ్గ ప్రభాకర్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలంలోని కాల్లకల్ బంగారమ్మ అమ్మవారి ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమల శ్రీ అయ్యప్పకు ఇరుముడి సమర్పించి స్వామి వారిని దర్శించు కొనడానికి బయలుదేరారు. గత 20 సంవత్సరములుగా ఇందులో సుమారు 6 సంవత్సరాలు సివిల్ దర్శనం, 14 సంవత్సరాలుగా అయ్యప్ప మాలలో స్వామి వారి దర్శనానికి వెళ్లడం జరుగుతుంది. స్వామివారి దీక్ష తీసుకోవడం వలన శారీరక రుగ్మతలతో పాటు మానసిక రుగ్మతలు తొలగుతాయని పేర్కొన్నారు. ఓపిక తెచ్చుకొని ప్రతివారు తప్పకుండా మాలధారణ వేయాలని కోరారు. ఈరుముడి కట్టుకున్న వారిలో ముఖ్య అతిథి స్వామి కాసం రంజిత్ రెడ్డితో పాటు పురం గిరిధర్ గురుస్వామి, కనిగిరి రవి, తుమ్మల రాజు గురు స్వాములు, ఐలేష్ యాదవ్, నత్తి బాలరాజ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా, శ్రీనివాస్ గౌడ్, గుజ్జుల స్వామిలు ఉన్నారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నారాయణపేట, జనవరి 4 (నిఘా న్యూస్): నూతన సంవత్సరం-2025 సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నూతన సంవత్సరం వేడుకలను కేకు కోసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట పోలీసుశాఖలో ఎన్నో అనుభవాలతో అనుభూతులతో తీపి, చేదు గుర్తులతో 2024వ సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సరం అనేది కేవలం తేదీలో మార్పు మాత్రమే కాదు. అది ఎన్నో అనుభవాలను అనుభూతులతో కూడిన జ్ఞాపకం. జిల్లా పోలీసులు నూతన సంవత్సర వేల కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని తద్వారా తెలంగాణ పోలీస్ కు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నారు.

కలెక్టర్ ను కలిసిన జిల్లా ఎస్పీ

నారాయణపేట, జనవరి 4 (నిఘా న్యూస్): నూతన సంవత్సరం 2025 సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, డీఎస్పీ ఎన్ లింగయ్య కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పోలీసు శాఖ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జిల్లాలో పోలీస్ శాఖ బాగా పనిచేస్తుందని అదే ఉత్సాహంతో మరింత బాగా పని చేసి జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

మొవ్వ బిజెపి మండల అధ్యక్షుడిగా కిరణ్ బాబు

పామర్రు, జనవరి 4 (నిఘా న్యూస్): బిజెపి పార్టీలో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటూ తనకు తగిన సాయం ప్రజలకు పనిచేస్తున్న కోసూరు గ్రామానికి చెందిన మదిరి కిరణ్ బాబు. పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలానికి బిజెపి మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పంతం గజేంద్ర, కృష్ణా జిల్లా ఓబిసి అధ్యక్షులు పోలన అశోక్ కుమార్, అలాగే బీజేపీ మండల నాయకులు దోమరి అనిల్ కుమార్, తెనాలి రాజా కిషోర్ నాడ విక్టర్ పాల్ కుక్కల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ టాలెంట్ టెస్ట్ లో తూప్రాన్ విద్యార్థుల ప్రతిభ

తూప్రాన్, డిసెంబర్ 4 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ ను శనివారం నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్న పత్రాల సీల్డ్ కవర్ ను మండల విద్యాధికారి నీల కంఠం విడుదల చేశారు. తెలుగు మీడియం ద్వితీయ స్థానం డి విశాల్ జడ్పీహెచ్ఎస్ వెంకటయపల్లి, తృతీయ స్థానం జి సుజాత ఉత్తీర్ణత సాధించారు. ఇంగ్లీష్ మీడియంలో ద్వితీయ స్థానం, కె అక్షయ్ జడ్పీహెచ్ఎస్ బాలురు తుప్రాన్, రెసిడెన్సీయల్ విభాగంలో ప్రథమ స్థానం ఎన్ దశరథ్ రెసిడెన్షియల్ పాఠశాల తూప్రాన్, ద్వితీయ స్థానం కావేరిలు ఉన్నారు. ఈ క్రీడల్లో ముఖ్య అతిథిగా వచ్చిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడానికి పర్యావరణ పరిరక్షణకు, మంచి పౌరులను తీర్చిదిద్దడానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉపయోగ పడే విధంగా బోధించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సుదర్శన్ మూర్తి, టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మెదక్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తిరునగిరి నర్సింలు, ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పాఠశాల ప్రధానాధ్యపాకులు రేఖ, టిపిటిఎఫ్ యుటిఎఫ్ అధ్యక్షులు యాదగిరి,

పద్మారావు, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ దేవయ్య, సోషల్ ఫోరం సభ్యులు రవిబాబు, సిద్ధిరాములు, శివరాజ్, కృపాకర్ రెడ్డి, సత్యనారాయణ, దేవి సింగ్, శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, సంజీవ్, సాయిలు, లింగం, ఆంజనేయులు, స్వరూప రాణి, పోచయ్య, వీరేశం, రఫీ, రాధకృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించండి

గండగలపాడులో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం ప్రారంభం

వైరా, జనవరి 4 (నిఘా న్యూస్): ప్రజల పక్షాన నికరంగా నిలబడి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ఆదరించాలని, భవిష్యత్తులో నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని, సిపిఐ(ఎం) బలపడితేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని వైరా మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు గండగలపాడు గ్రామంలో ఆయన ప్రారంభించారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించి ఉద్యమాలను బలపరచాలని, భాగస్వాములు కావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు

చేయాలని డిమాండ్ చేశారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణీ, శాఖ కార్యదర్శి గుమ్మా నరసింహారావు, పార్టీ పట్టణ నాయకులు మల్లెంపాటి రామారావు, కామినేని రవి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, పల్లెబోయిన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ శబరి జన్మదిన వేడుకలు

నంద్యాల, జనవరి 4 (నిఘా న్యూస్): నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో శనివారం ఘనంగా జన్మదిన వేడుకలను అభిమానులు కేక్ కట్ చేసి, పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పెద్ద పెద్ద బ్యానర్లు, కటౌట్లు, వాల్ పోస్టర్లు వేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి ఇంటి ఆవరణలో టీ బి రోగులకు నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్. వెంకటరమణ, జిల్లా టీ బి,కుష్ఠ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ శారదాబాయ్, డి పి ఎం ఓ డాక్టర్ అంకిరెడ్డి, టీ బి వ్యాధి జిల్లా ఆఫీసర్ డాక్టర్ వినయ్ లు కందిపప్పు, వేరుశెనగ పప్పు, బెల్లం, రాగిపిండి, ప్రీడమ్ ఆయిల్ తదితర పౌష్టిక ఆహార కిట్లు టీ బి రోగులకు అందించారు. అనంతరం రోగులకు, నిరుపేదలకు బి ఎస్ ఎన్ ఎల్ (టెలికామ్ సంస్థ) సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆఫీస్ ఇంచార్జి, టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు శశి శేఖర్ శర్మ, బైరెడ్డి శంకరమ్మ, కోడూరు సంజీవరెడ్డి,

అజయ్, సూరి, కృష్టారావు, భగీరథరెడ్డి, పోలిరెడ్డి, పుల్లయ్య, డి.నాగేశ్వరరెడ్డి, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పి.శ్రీనివాసులు, శ్రీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు స్థిరమైన జీవనోపాధి కోసం కృషి

ఎలక్ట్రో స్టీల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ

జిల్లాఎస్పీ సుబ్బారాయుడు

శ్రీకాళహస్తి, జనవరి 4 (నిఘా న్యూస్): ఎలక్ట్రో స్టీల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటిషియన్ కోర్స్ మొదటి బ్యాచ్ శిక్షణ ముగింపు సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, యాజమాన్యానికి తమ పరిశ్రమల అభివృద్ధి ఎంత ముఖ్యమో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అలాగే ప్రతి ఇంట్లో స్త్రీ ఎంత చురుకుగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుందన్నారు. శ్రీకాళహస్తి పరిసర గ్రామాల మహిళలకు బ్యూటిషియన్ కోర్సులో శిక్షణ ఇచ్చి, వారి ఆర్థికంగా నిలదొక్కుకునేలా దోహదపడిన ఎలక్ట్రాల్ కాస్టింగ్ లిమిటెడ్ యాజమాన్యంను అయన అభినందించారు. ఈసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ ఖండేల్వాల్, మాట్లాడుతూ మహిళలు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించేందుకు ఈసీఎల్ సంస్థ కృషి చేస్తుందన్నారు. సీనియర్

జనరల్ మేనేజర్ దోరైరాజ్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎస్పీ బహుమతులు అందజేశారు.

రహదారి భద్రతపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన

ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి

ఉప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో శనివారం ఉప్పల్ ట్రాఫిక్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో వాహనదారులకు సీటు బెల్టు ఎందుకు పెట్టుకోవాలో అవగాహన కల్పించడంతోపాటు, క్యాబ్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నియమాలు పాటించాలని పేర్కొన్నారు. ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. మన ప్రాణాలతో పాటు, ఇతరుల ప్రాణాలను కాపాడుకోగలమని సూచించారు. తప్పుడు పార్కింగ్ రాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని అవగాహన కల్పించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని క్యాబ్ డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ బాల నరేష్ ఏఎస్ఐ మాధవరావు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి మల్లాపూర్ థీమ్ పార్క్

పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, జనవరి 4 (నిఘా న్యూస్): మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక హంగులతో, ఆహ్లాదమైన థీమ్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే సంక్రాంతి పండుగ తరువాత థీమ్ పార్కును ప్రారంభించుకుందామని తెలిపారు. నియోజకవర్గంలో అత్యంత సుందరంగా తయారవుతున్న థీమ్ పార్క్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. అధికారులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారి ఏఈ. శ్రవంతి, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, ఫైళ్ల ప్రవీణ్, పద్మరెడ్డి, దయాకర్ రెడ్డి, బుసాని రఘు, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్ రావు, శీలం ప్రవీణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప గడ్డలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

చిలుకానగర్, జనవరి 4 (నిఘా న్యూస్): బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు నూతన సంవత్సరం క్యాలెండర్ ను శనివారం బీరప్ప గడ్డ లోని శ్రీ తేనె లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు స్వామివారి ఆశీస్సులు తమపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచకొండ శివకుమార్, టీ.లక్ష్మీనారాయణ, ఎస్.కృష్ణ, ఎస్.నాగరాజు, పి.శ్రీనివాస్, ఎం.నవీన్, ఎస్.నరేందర్, ఎస్.మణికంఠ సిహెచ్ కిరణ్ కుమార్ బి.ఈశ్వర్, పి.శివకుమార్, ఎస్.మధు, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధి రాచకొండ శివకుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ బీరప్ప గడ్డ వెస్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. -

అయ్యప్ప స్వాములకు వస్త్రాలు అందుచేత

విద్యానగర్, జనవరి 4 (నిఘా న్యూస్): శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యా రాణి శనివారం విద్యానగర్ లో అయ్యప్ప మాల వేసుకున్న భక్తులకు నూతన వస్త్రాలను అందచేశారు. అయ్యప్ప స్వాములకు వస్త్రాలను గత ఐదు సంవత్సరాలుగా అందించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాన్ని స్వామి అనుగ్రహంతో ఇక ముందు కూడా కొనసాగించాలని అనుకుంటున్నట్లు సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి అన్నారు. ఈ సారి విడతల వారిగా అయ్యప్ప మాల వేసుకున్న భక్తులకు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేణు గీతిక, ఆంజనేయులు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాలిస్తే జరిమానా

గోడపత్రికను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్ రామ్

పహాడీషరీఫ్, జనవరి 4 (నిఘా న్యూస్): బహిరంగ ప్రదేశాలలో చెత్త కాల్చివేస్తే ఐదు వేల జరిమానా విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ హమాద్ సాది తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమంలో చెత్తను కాల్చవద్దు అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్తను కాల్చడంతో అందులో నుంచి వచ్చే పొగ కాలనీ వాసులు పీల్చడం ద్వారా అనారోగ్యాల బారిన పడతారన్నారు. చెత్తను ఎవరైనా బహిరంగ ప్రదేశాలు కాల్చివేస్తే ఐదు వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఖాజా మోయిజుద్దీన్, పర్యావరణ అధికారి ఎం.శ్రీనివాస్, త్రివేణి, బాలమణి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాత ప్రభువు జగదీష్ గురు స్వామి

- అంబర్ పేట పోచమ్మ బస్తీలో స్వాములకు అన్నప్రసాద వితరణ
- గత 11 ఏళ్లుగా నిర్విఘ్నంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

అంబర్ పేట, జనవరి 4 (నిఘా న్యూస్): అంబర్ పేట పోచమ్మ బస్తీకి చెందిన జగదీష్ గురుస్వామి ఆధ్వర్యంలో గత 11 ఏళ్లుగా అయ్యప్ప దీక్షల సందర్భంగా స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా చేపడుతున్నారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో అంబర్ పేటతో పాటు నగరంలో పెద్ద సంఖ్యలో స్వాములు అయ్యప్ప దీక్షలు తీసుకుంటారు. ఈ క్రమంలో జగదీష్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జనవరి ఒకటవ తేదీ నుంచి 11 వ తేదీ వరకు పోచమ్మ బస్తీ స్వామి దయానంద కమ్యూనిటీ హాల్లో ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపడుతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ముగిసిన తర్వాత జగదీష్ గురు స్వామి 11 రోజుల పాటు అన్న ప్రసాద వితరణను చేపడుతూ స్వాములకు అండగా నిలుస్తున్నారు. అంబర్ పేట, రామంతాపూర్, చిక్కడపల్లి, మూసారాంబాగ్, మలక్ పేట్ తదితర ప్రాంతాల నుంచి అయ్యప్ప స్వాములు ఇక్కడికి వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. అయ్యప్ప దీక్ష తీసుకుని వివిధ పనుల మీద బయటకు వెళ్లే వారికి, ఉద్యోగరీత్యా వెళ్లే వారికి ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఈ ఏడాది జనవరి ఒకటవ తేదీ నుంచి జనవరి 11 వ తేదీ వరకు ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదాత ప్రభువు జగదీష్ గురుస్వామి మాట్లాడుతూ తాను గత 32 ఏళ్లుగా అయ్యప్ప దీక్ష తీసుకుంటున్నానని తెలిపారు. అంబర్ పేట నుండి తాను మొట్టమొదటిసారిగా స్వాముల కోసం శబరిమలకు బస్సును తీశానని, అప్పట్లో తాను రూ.600 లకు స్వాములను దర్శనానికి

తీసుకెళ్లాలని తెలిపారు. అయ్యప్ప స్వామి వారి కృపతో గత 11 ఏళ్లుగా స్వాములకు అన్న అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. 11 ఏళ్ల క్రితం మధ్యాహ్నం వేళ తాను అంబర్ పేట అయ్యప్ప దేవాలయం వద్ద నిలబడి ఉండగా ఇద్దరు స్వాములు ఆకలితో అలమటిస్తూ అక్కడికి వచ్చి ఇక్కడ బిక్ష ఎక్కడ పెడతారు అని అడిగారని తెలిపారు. ఆ సమయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎవరు ప్రారంభించకపోవడంతో వారి ఆకలిని చూసి తాను చలించిపోయానని, అప్పటినుండి తాను స్వాముల కోసం ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించానని చెప్పారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు స్వాములకు అన్న ప్రసాదాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు దాదాపు 300 మంది స్వాములు తమ వద్ద అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి తమ వంతు సహాయ, సహకారాలను అందిస్తున్న వారందరికీ జగదీష్ గురుస్వామి ధన్యవాదాలు తెలిపారు.

కొండబాబును సన్మానించిన వాసవి సంఘం ప్రతినిధులు

జగ్గంపేట, జనవరి 4 (నిఘా న్యూస్): స్థానిక సర్వీసు రోడ్ లోని శ్రీ కాంప్లెక్స్ ఆవరణలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ను ఘనంగా సత్కరించి, భగవద్గీతను అందించిన గొల్లప్రోలు ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి సంఘం ప్రముఖులు. ఈ సందర్భంగా గొల్లప్రోలు వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కూచిమంచి పాపారావు మాట్లాడుతూ అందరి అభిమాన పాత్రుడు కొత్త కొండబాబును రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆర్యవైశ్యుల అభివృద్ధికి కొండబాబు కృషిచేసి ప్రభుత్వంతో పేద ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూచి మంచి పాపారావు,

గొల్లపూడి భాస్కరం, గొల్లపూడి సాయి చలమయ్య, కేదారిశెట్టి నానాజీ, దంగేటి శ్రీరామ్ కృష్ణ, దుర్గపు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే చెప్పండి పరిష్కరిస్తాను

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో కార్పొరేటర్ గీత

ఉప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో కార్పొరేటర్ బన్నాల గీత అధ్యక్షతన ఉప్పల్ ప్రాదమిక అరోగ్య కేంద్రంలో శనివారం జరిగింది. ప్రతి ఏడాది లాగా ఈ సంవత్సరం కూడా 30 వేల రూపాయలు ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించడం జరిగిందని వాటిని ఆసుపత్రి అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామని అన్నారు. గతంలో లేబర్ రూమ్ మెయిన్ డోర్ బాగు చేశామని, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ల బెడ్లను మార్చామని, చిన్న చిన్న పనులు బోర్ మోటర్ ఫ్యాన్లు రిపేర్లు చేయడం జరిగిందని, ఈసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఇంటీరియర్ వాల్ పెయింటింగ్, వాష్ బేసిన్, ఫ్యాన్లు, లైట్లు మార్చాలని సమావేశంలో తీర్మానించారు. ఇంకా ఏమైన అవసరాలు ఉంటే కార్పొరేటర్ దృష్టికి తెస్తే

వాటిని పరిష్కరిస్తామని కార్పొరేటర్ గీత అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్.సౌశీల్య రాణి, డాక్టర్.సంధ్య రాణి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి అండగా నిలిచిన కేకే

కలెక్టర్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా నియామకం

ముస్తాబాద్, జనవరి 4 (నిఘా న్యూస్): ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గొట్టే సుమలత పుట్టుకతోనే దివ్యాంగురాలు. చదువుకోవడానికి తన అంగవైకల్యం అధిగమించి ఉన్నత చదువులు చదివింది. ఉపాధి లేక తల్లిదండ్రులు ఇద్దరూ వృద్ధులు కావడంతో పనిచేయని స్థితిలో ఉండడం పెన్షన్ డబ్బుతో కుటుంబాన్ని పోషించడానికి చాలా ఇబ్బందులు పడింది. ఏదైనా ఉపాధి చూపాలని గత ప్రభుత్వ పెద్దలను ఎన్నోసార్లు కలిసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. దివ్యాంగురాలు దీన స్థితిని ముస్తాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జేల రాజు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఉపాధి కల్పించాలని కోరారు. స్పందించిన కేకే మహేందర్ రెడ్డి కలెక్టర్ సందీప్ కుమార్ ఝు కు విషయం

తెలియజేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్ నియమానికి ఆదేశాలు జారీ చేశారు. తనకు అండగా ఉండి ఉద్యోగ భరోసా కల్పించిన కేకే మహేందర్ కి ముస్తాబాద్ మండల అధ్యక్షుడు, ఏళ్ళ బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, బాల్ రెడ్డి లకు సుమలత, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పల్నాడు బాలోత్సవంలో ఐగ్రో విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట, జనవరి 4 (నిఘా న్యూస్): పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించబడిన పల్నాడు బాలోత్సవంలో వివిధ సాంస్కృతిక పోటీలలో ఐగ్రో అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు 21 బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కేవలం చదువుకే కాక వివిధ రంగాలలో పిల్లలు రాణించే విధంగా శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన స్కూల్ మ్యూజిక్ టీచర్ మౌలాలి, డాన్స్ టీచర్ సుహాసిని, యాక్టివిటీస్ కోఆర్డినేటర్ మాధవి బాలోత్సవం కమిటి వారికి అభినందనలు తెలియజేశారు. ప్రిన్సిపల్ దివి శేషశాయి మాట్లాడుతూ పిల్లల పండుగ బాలోత్సవం లో పాల్గొన్న విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు, స్కూల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయిబాబా, సాయి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు

స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇన్చార్జి సభ్యులు యస్.కె.జిలానీ మాలిక్, వేల్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

అంబర్ పేట, జనవరి 4 (నిఘా న్యూస్): ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక అంబర్ పేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో గోల్నాక న్యూ కమలానగర్ కమిటీ హాల్లో లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దేవరుప్పుల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని బ్రెయిలీ చిత్రపటానికి పూల మాల వేసి వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ గారి బ్రెయిలీ లిపి ద్వారా ఎందరో కళ్ళు (చూపు)లేని వారు విద్యాను అభ్యసించి ఉన్నతమైన స్థాయికి ఎదిగారని తెలిపారు. ఆయన జయంతి రోజు ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం గా నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. బ్రెయిలీ జీవితాన్ని యువకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక అంబర్ పేట నియోజకవర్గ అధ్యక్షుడు మందా బిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులు సిద్ధం నరసింహారావు, వర్కింగ్

ప్రెసిడెంట్ తాళ్ల బాబురావు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కాసా ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీ శివాని, కమిటీ సభ్యులు అశోక్, మనన్ పాల్గొన్నారు.

బాగ్ అంబర్ పేట్ గురువాయూర్ శ్రీ కృష్ణ మందిరంలో శనివారం ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప దర్శనానికి బయలుదేరిన రాష్ట్ర టిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి తదితరులు.

-అంబర్ పేట, జనవరి 4 (నిఘా న్యూస్):

డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ప్రతి గురువారం అన్నదానం

హాజరైన జనసేన ఇంఛార్జి వినుత కోట

శ్రీకాళహస్తి, జనవరి 4 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ప్రతి గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం గత 24 వారాలుగా నిర్వహిస్తున్నారు. ఈ వారం 25 వ వారం కావడంతో వినుత కోటా 25 బియ్యం బస్తాలు డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహణ సమన్వయకర్తలు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తిలో ప్రతి వారం అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ 25 వారాల్లో వేలమంది పేదల ఆకలి తీర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేట చంద్ర శేఖర్, కావలి శివకుమార్, తోట గణేష్, భాగ్య లక్ష్మి ,పేట చిరంజీవి, రవి కుమార్ రెడ్డి, కవిత బాలాజీ, నితీష్, వెంకటరమణ, దుమ్ము రాయల్ శారద, గాయత్రి సురేష్, శీను, తేజ దినేష్, మని తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించిన బృందమ్మ

శ్రీకాళహస్తి, జనవరి 4 (నిఘా న్యూస్): ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన బొజ్జల బృందమ్మ. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విద్యార్థులకు నిలిపివేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం. శ్రీకాళహస్తిలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల బాలికల కళాశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించిన బొజ్జల బృందమ్మ. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు కావలసిన వసతులను అడిగి తెలుసుకుని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ద్వారా వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించిన కార్పొరేటర్

అంబర్ పేట, జనవరి 4 (నిఘా న్యూస్): అంబర్ పేట డివిజన్ లో రోడ్డు ప్రమాదాల నివారించడంలో భాగంగా డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పలు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి బాపునగర్, చెన్నారెడ్డి నగర్,న్యూ పటేల్ నగర్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం ఏరియాలో మరిన్ని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దయాకర్ యాదవ్,చిమ్మి,జాకీ బాబు,మోహన్,శారద, సంతోచారి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పోతుగల్ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం

ముస్తాబాద్, జనవరి 4 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాణి నర్సింలు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సిసి, డ్రైనేజీ, కూలిన ప్రహరీ గోడ నిర్మాణం కవర్ షెడ్ ఒక గది నిర్మాణం చేపట్టేందుకు కమిటీ సభ్యులతో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే స్వాగత తోరణం ఎడ్ల బండితో కూడిన రైతుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, కార్యదర్శి హరినాథ్, ముస్తాబాద్ సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు సత్యం గౌడ్, శంకర్, ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్, మున్నా, రాజయ్య బుచ్చయ్య, యాదగిరి రెడ్డి,రాములు, సుధాకర్ రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రాజు రెడ్డి తదితరులు ఉన్నారు.

-పహాడీషరీఫ్, జనవరి 4 (నిఘా న్యూస్):

కేటీఆర్ ను కలిసిన గోపరాజు శ్రీనివాస్

శేరిలింగంపల్లి, జనవరి 4 (నిఘా న్యూస్): నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకుని శనివారం బీఆర్ యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మియాపూర్ డివిజన్ కు చెందిన బీ ఆర్ యస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాస్ రావు తెలంగాణ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

ఉప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): ఉప్పల్ మినీ శిల్పారామంలో వరనాథపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం వీణ అయ్యర్ భరత కళాక్షేత్రం శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. పూర్వ రంగం, పుష్పాంజలి, ప్రాణవాకారం, జనుత శబ్దం, భామాకలాపం, తిల్లాన, తరంగం మొదలైన అంశాలను కాశిక, తన్వి, లావణ్య, సాన్విక, శ్రీనిధి, గగన, హరిణి, కీర్తన, రిత్విక, మౌనిక, సాయి మనస్విని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

మేడ్చల్ లో ట్రాఫిక్ మళ్లింపు

మేడ్చల్, జనవరి 4 (నిఘా న్యూస్): మేడ్చల్ జాతీయ రహదారిపై జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా మేడ్చల్ బస్ స్టేషన్ ముందు పిల్లర్ పనులు కొనసాగుతున్నందున ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలవకుండా మేడ్చల్ నుండి కిష్టాపూర్ వెళ్లే రహదారిని కిష్టాపూర్ నుండి వచ్చే వాహనాలను పట్టణంలోని సూర్య హాస్పిటల్ దగ్గర బంద్ చేసి ట్రాఫిక్ మళ్ళింపు చేపడుతున్నామని ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇతర మార్గాల్లో వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

జగిత్యాల, జనవరి 4 (నిఘా న్యూస్): జగిత్యాల జిల్లా మహిళా శిశు దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ పరిశోధన, శిక్షణ కేంద్రం టీచర్స్ భవన్ లో లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన వేడుకలలో పాల్గొని దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి,2025 బ్రెయిలీ క్యాలండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్.సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ డి ఓ డాక్టర్ నరేష్, ఈఈ ఏ హెచ్ ఖాన్, డి ఈ వాజిద్, సీడీపీవో మమత, తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బొగ్గారపు ఆంజనేయులు గుప్త జన్మదినం బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి బిలకంటి కిరణ్ కుమార్ గుప్త, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీదర్ గుప్త, కోశాదికారి ఆకుల బాల జంగయ్య గుప్త, బడంగ్ పేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తానుపునూరి శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు గుప్త, కోశాధికారి రామమూర్తి గుప్త, నాదర్గుల్ సంఘం అధ్యక్షులు వంగాల ఓంకారం గుప్త, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ట్రస్ట్ చైర్మెన్ తేరటిపల్లి శ్రీనివాస్ గుప్త,గందే వెంకటేశ్వర్లు గుప్త యిరువెంట సురేష్ గుప్త, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

-బాలాపూర్, జనవరి 4 (నిఘా న్యూస్):

రోడ్లు ఊడ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

జగిత్యాల, జనవరి 4 (నిఘా న్యూస్): జగిత్యాల జిల్లాలో తమ సమగ్ర శిక్ష ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్లు ఊడ్చి వినూత్నంగా నిరసన తెలిపారు.

జూనియర్ కళాశాలలో..

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభం

చంద్రగిరి, జనవరి 4 (నిఘా న్యూస్:) తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం లోని పాకాల ప్రభుత్వ జూనియర్ బాలుర,బాలికల కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పాకాల జడ్పిటిసి నంగా పద్మజ శనివారం ప్రారంభించారు. మధ్యాహ్నం విద్యార్థులకు నంగా బాబు రెడ్డి,పద్మజా రెడ్డి భోజనం వడ్డించారు. ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృతిక శుక్ల ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి ఎం.విశ్వనాథ్ నాయక్ సహకారంతో నిర్వహించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బేబీశ్వర్ రెడ్డి,ఉమామహేశ్వరి,ఎంఈఓలు బాబ్జి,లింగయ్య, ముని రాజా ఆర్.వి.ప్రసాద్ వావిళ్ల మోహన్,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై అధికారులు అకస్మిక తనిఖీలు

వలిగొండ, జనవరి 4 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా నిల్వచేసిన హోటలలో 10 సిలిండర్ లను గుర్తించి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శోభారాణి ,డిటి బాలమణి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతోనే అవినీతి అంతం

యాక్ క్యాలెండర్ ఆవిష్కరించిన చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్

హైదరాబాద్, జనవరి 4 (నిఘా న్యూస్): అవినీతి రహిత సమాజం కోసం యువతకు చట్టాలపై అవగాహన కల్పించాలని చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్ అన్నారు. శనివారం జైలు కార్యాలయంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి సమాజంలో జరిగే వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆ బాధ్యత యూత్ ఫర్ యాంటీ కరప్షన్ తీసుకొవాలన్నారు. ప్రశ్నించే విధానంతోనే మెరుగైన సమాజం ఏర్పడుతోందని అన్నారు. సమాజంలో మార్పు కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న వినూత్న కార్యక్రమాలు అభినందించే విధంగా ఉన్నాయన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రాజేంద్ర, హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, కోర్ కమిటి సభ్యులు కొమటి రమేశ్ బాబు, ధ్యేవనపల్లి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ అభివృద్ధిపై ఎమ్మెల్యే కలెక్టర్ సమీక్ష

- ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి
- శివరాత్రి నాటికి ఆలయ విస్తరణ పనులు ప్రారంభించాలి
- భక్తులకు వేగంగా దర్శనం మంచి వసతి కల్పనకు కృషి
- అంబేద్కర్ జంక్షన్ వద్ద కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు

వేములవాడ, జనవరి 4 (నిఘా న్యూస్): దక్షిణ కాశి గా ప్రసిద్ధి గాంచిన వేములవాడ ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. బద్ది పోచమ్మ ఆలయం రిన్నోవేషన్ పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ-కోరుట్ల, వేములవాడ వట్టెమ్లా రోడ్డు విస్తరణ పనులు, మూడవ బ్రిడ్జి నుంచి రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు విస్తరణ పనులు, భక్తులకు ఆధునిక వస్తువుల కల్పన, అన్నదానం భవన్ నిర్మాణం, అంబేద్కర్ జంక్షన్, జయవరం లేఔట్ అభివృద్ధి వంటి సుమారు 199.49 కోట్ల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ కార్యాలయంలో సామాగ్రి ఫర్నిచర్ కొనుగోలు చేయమని సంవత్సరం క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు చేయలేదని ఆయన ఆలయ అధికారులపై మండిపడ్డారు. సంక్రాంతి నాటికి అన్నదాన భోజన హాల్, సమావేశ మందిరంలో నూతన ఫర్నీచర్ అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. ఆలయం వద్ద భక్తుల వసతి కోసం సూట్ రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల వసతి దగ్గర పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దోమలు వంటి సమస్యలు రాకుండా రెగ్యులర్ ఫాగ్గింగ్ జరగాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద బోనాలు, పట్నాల మండపాలు, వేయిటింగ్ హాల్ నిర్మాణానికి 39 గుంటల భూమి సేకరించామని, 9 కోట్ల 90 లక్షలతో చేపట్టిన బద్ది పోచమ్మ రిన్నోవేషన్ పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుడి చెరువు విస్తరణ కోసం 34 ఎకరాల పట్టా భూమి సేకరించామని, 12 కోట్లతో గుడి చెరువు మిని ట్యాంక్ బండ్ అభివృద్ధి, ఫ్యామిలీ థియేటర్, విగ్రహం, నీటి సరఫరా, విద్యుత్ ,ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్ పనులు శివరాత్రి కు ముందు ప్రారంభం కావాలని అన్నారు. ఒక తీరం వైపు భక్తులు స్నానం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉండాలని, అక్కడ బోటింగ్ సౌకర్యం కూడా మరో తీరం వైపు ఉండే విధంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి జరగాలని అన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని, అక్కడ అంబెద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శివార్చన వేదిక వద్ద అవసరమైన సామాగ్రి, ఇతర పనులు పూర్తిచేయాలని అన్నారు. వేములవాడ-కోరుట్ల, వేములవాడ-వట్టేమ్ల కు 9 కోట్ల 95 లక్షలతో చేపట్టిన 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. మూల వాగు బ్రిడ్జి నుంచి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఆలయ విస్తరణ కు సంబంధించి డి.పి.ఆర్ పనులు నెలాఖరు నాటికి, అన్నదాన సత్ర భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే అందించాలని అన్నారు. వేములవాడ ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చేందుకు వీలుగా ఆలయం బయట ఉన్న గుడి చెరువు అభివృద్ధి, బద్దె పోచమ్మ, రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు శివరాత్రి లోపు ప్రారంభం కావాలని, ఆలయం లోపల విస్తరణ పనులు శివరాత్రి తర్వాత ప్రారంభించేలా ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ దేవాలయం సంబంధించి సమావేశ మందిరం, భోజన హాల్ లో అవసరమైన ఫర్నిచర్ కు వెంటనే షార్ట్ టెండర్ పిలిచి మూడు రోజులలో కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలల కాలంలో గుడి చెరువు దగ్గర చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆర్.అండ్.బి,ఇరిగేషన్, వేములవాడ దేవస్థానం అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు నిరసన

అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 4 (నిఘా న్యూస్): మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ ఎమ్ ఆర్, పిక్స్ డ్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలని రెండవ పిఆర్ సిలో కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లు రూ.21 వేల వేతనం, కార్మికులకి, రెయిన్ కోట్లు, స్వెటర్లు, బట్టలు చెప్పులు, సకాలంలో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను పట్టించుకోవడం లేదని సిఎం జోక్యం చేసుకొని మున్సిపాలిటీ కార్మికులకి ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ కార్మికులగా గుర్తించాలని కనీస వేతనాలు అమలు చేయాలని లేనిచో ఆందోళన పోరాటాలు ఉధృతంగా చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నెల 6న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియునాయకులు గుండె శివకుమార్, జవాన్ నరసింహ, రవి, మైసయ్య, బాబు, వసంత,లక్ష్మమ్మ, పద్మమ్మ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

పాలం గట్టు వద్ద విద్యుత్ షాక్ తో రైతు మృతి

మద్దూర్, జనవరి 4 (నిఘా న్యూస్): విద్యుత్ షాక్ తో ఓ యువరైతు మృతి చెందాడు, ఉమ్మడి మద్దూరు మండలంలోని దుప్పటిగాట్టు గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు వడ్ల కురుమప్ప (30) ఉదయం పొలం దగ్గరకు వెళ్ళాడని, పొలానికి నీళ్లు పెట్టే సమయంలో ప్రమాదవశత్తు కరెంట్ షాక్ తగిలి, వడ్ల కురుమప్ప అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. పక్క పొలంలో అదే గ్రామానికి చెందిన సాయిరెడ్డి అనే రైతు పొలానికి రక్షణ కవచం కోసం పొలం చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడంతోనే ఈ యువరైతు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. పక్క పొలంలో తన పంట రక్షణ కోసం విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం వలనే ఈ సంఘటన జరిగిందని గ్రామ ప్రజలు అంటున్నారు.ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఉన్న యువరైతు చనిపోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

రాష్ట్రస్థాయి యోగ విజేతకు అభినందన సభ

వరంగల్, జనవరి 4 (నిఘా న్యూస్): హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, ఇటీవల జరిగిన తెలంగాణ సీఎం కప్ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో అండర్ 19 రిథమిక్ యోగ విభాగంలో ద్వితీయ బహుమతి పొందిన పత్తిపాక ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి గడ్డి నవదీప్ అభినందన సభ శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.మాధవి అధ్యక్షత వహించగా శాయంపేట మండల విద్యాశాఖ అధికారి జి.బిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మన మండలం నుండి విజేతగా నిలవడం గర్వ కారణం అని కొనియాడారు. నవదీప్, యోగా కోచ్ బొలిశెట్టి కమలాకర్ ను శాయంపేట ఎంపీడీవో ఫణి చందర్, పత్తిపాక గ్రామ కార్యదర్శి రాజారాం పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాధవి, ఉపాధ్యాయులు అనిత, విజయ, సోంబాబు, శ్రీనివాస్, చాను పాషా, సురేందర్ లు అభినందించారు. విజేత నవదీప్ త్వరలో సీఎం నుండి 15వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందుకోనున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

రైల్వే వంతెన నిర్మాణం పనులను పరిశీలించిన పావని

- ఇండ్లను తొలగించిన శిథిలాలను వెంటనే తొలగించాలి
- ఆర్ అండ్ బి అధికారులను
- కోరిన మున్సిపల్ చైర్మన్ పావని యాదవ్

ఘట్ కేసర్, జనవరి 4 (నిఘా న్యూస్): రైల్వే వంతెన నిర్మాణంలో అడ్డు వచ్చిన ఇండ్లను తొలగించిన శిథిలాలు వెంటనే తొలగించాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని యాదవ్ కోరారు. శనివారం ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణం పనులను పరిశీలిస్తూ రోడ్డుమీద పడి ఉన్న శిథిలాలను తొలగించి వాహనదారులకు, పాదాచారులకు అంతరాయం కలుగకుండా వాటిని వెంటనే తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. ఇండ్లు పూర్తిగా ధ్వంసమై ఆర్ అండ్ బి అధికారులు చూపించిన మార్కింగ్ చేసిన 50 ఫీట్లు వరకు వదిలేసి మిగిలిన స్థలంలో నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. లేదంటే ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏ ఈ రంజిత్ ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ ముస్లిం స్మశాన వాటికల అభివృద్ధికి కృషి

ఘట్ కేసర్, జనవరి 4 (నిఘా న్యూస్): హిందూ ముస్లింల స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తామని ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ ముల్లి పావని యాదవ్ అన్నారు. శనివారం ఉదయం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హిందూ ముస్లింల స్మశానవాటికలను హిందూ, ముస్లిం ప్రజలతో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ స్మశాన వాటికలకు ప్రత్యేక నిధులు కేటాయించామని, హిందూ, ముస్లిం సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు పార్క్, మైనార్టీ మాజీ అధ్యక్షుడు కుతుబ్, నాయకులు అన్ను, నజీర్ నవీన్, ఖలీల్, అస్లం షకిల్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

బోడుప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): శ్రీ గాయత్రి విశ్వకర్మ సంఘం, బోడుప్పల్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ సమాజం అభ్యున్నతి కోసం సంకల్పం, ఐక్యత, సహకారం చాలా ముఖ్యమైన అంశాలు. మనం మన పూర్వీకుల కృషిని స్మరించుకోవడం, వారి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో ఈ సంఘం ముందంజలో ఉందన్నారు. మన యువత సమాజంలో మరింత చైతన్యం సృష్టించాలని ప్రతి ఒక్కరూ మన సమాజ అభివృద్ధి కోసం మేము చేసిన కృషిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మదన్ మోహన్ చారి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ వీరచారి, సంఘం అధ్యక్షులు బుజ్జోజు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి నర్సింహా చారి, కోశాధికారి శ్రీహరి చారి తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పార్వతినగర్ లో ఉచిత వైద్య శిబిరం

ముఖ్య అతిథిగా హాజరైన తుంగతుర్తి రవి

మేడిపల్లి, జనవరి 4 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ లోని పార్వతినగర్ లో మినీ ట్యాంక్ బండ్ ఎంట్రెన్స్ వే దగ్గర వడ్డేపల్లి వివేకమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో బిపి షుగర్, డెంటల్, కంటి సమస్యలను వైద్య శిబిరంలో చూడడం జరిగింది. విజయ నేత్రాలయ, రాఫా డయాగ్నస్టిక్ సెంటర్ బృందంచే పిఎంసి మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరయ్యారు. రాబోయే రోజులలో అనేక క్యాంపులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలుగువెల్లి సుదర్శన్ రెడ్డి, ఎన్.ఎన్.కే దుర్గ, సేవాదళ్ అధ్యక్షులు కృష్ణ, కపిల్ డయాగ్నస్టిక్ సెంటర్ ఫౌండర్ పి.వీరయ్య, ప్రైసైల్లా, కరుణాకర్, విజయ నేత్రాలయ డైరెక్టర్స్ ఏం.మధుసూదన్ రెడ్డి, సుష్మా రెడ్డి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ ని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు కౌన్సిలర్లు నాయకులతో కలిసి రాజన్న ప్రసాదాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

-వేములవాడ, జనవరి 4 (నిఘా న్యూస్):

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన అయ్యన్న

అనకాపల్లి, జనవరి 4 (నిఘా న్యూస్): నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సభాపతి నర్సీపట్నం శాసనసభ్యులు అయ్యన్నపాత్రుడు ప్రారంభించి విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో డొక్కా సీతమ్మ అనే మహిళ ఎంతోమందికి ఉచితంగా భోజనం పెట్టి వారి ఆకలిని తీర్చేదని ఉప ముఖ్యమంత్రి ఆమె సేవకు చిహ్నంగా ఈ కార్యక్రమానికి ఆమె పేరు పెట్టారన్నారు.

టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా రామలక్ష్మయ్య

అశ్వారావుపేట, జనవరి 4 (నిఘా న్యూస్): టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ బోర్డ్ సభ్యుడిగా అశ్వారావు పేట మండలం, తిరుమల కుంట గ్రామానికి చెందిన పల్లెల రామలక్ష్మయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం నియామక పత్రాన్ని ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తనను అడ్వైజరి కమిటీ సభ్యుడిగా నియమించేందుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ కు పల్లెల రామలక్ష్మయ్య కృతజ్ఞతలు చెప్పారు.

నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన చైర్ పర్సన్ జయశ్రీ

అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 4 (నిఘా న్యూస్): ప్రభాత సూర్యుడు దిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి, ప్రభాత సూర్యుడు దినపత్రిక ఎడిటర్ తో కలిసి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెదపూడి, జనవరి 4 (నిఘా న్యూస్): కాకినాడ జిల్ల గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన ది గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వ్యాపార అభివృద్ధి జరగాలని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా అనేక మంచి పనులు ప్రారంభించాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ది గొల్లల మామిడాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, గొల్లల మామిడాడ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ద

కుట్టు శిక్షణ ద్వారా స్వయం ఉపాధి

వరంగల్, జనవరి 4 (నిఘా న్యూస్): మడికొండలో 46 వ డివిజన్ లో సిరి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ పొందిన అభ్యర్థులకు శనివారం సర్టిఫికెట్లు బహుకరించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మునిగాల సరోజన మౌనిక అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గత సెప్టెంబర్ మాసం నుండి నేటి వరకు మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరికీ సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలంతా చైతన్యవంతమై బ్యాంకు లోన్ తీసుకునే అవకాశాలు ఏర్పాటు చేస్తామని సూచించారు. వారి అవసరాల కై లింకేజీ లోన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ మహిళలు ప్రతి రోజు రెండు గంటలు సమయం కేటాయించి మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ ఉచిత కుట్టుమిషన్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.మహమ్మద్ పాషా కుమారస్వామి రాజారాం లబ్ధిదారులు శిక్షకురాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించాలి

పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట, జనవరి 4 (నిఘా న్యూస్): విద్యార్థినిలు 100 శాతం ఫలితాలు సాధించాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం నాడు అశ్వారావుపేట మండలం అనంతారంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతొ ఐటీడీఏ అధికారులు ఏ పీ ఓ జనరల్ డేవిడ్ రాజు సందర్శించారు. విద్యార్థులు తయారుచేసిన అగ్రికల్చరల్ ప్లాంట్స్, సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయని ఎక్కువగా కష్టపడాలని విద్యార్థులను కోరారు. ఏపీఓ జనరల్ డేవిడ్రాజు మాట్లాడుతూ. క్రమశిక్షణతో విద్యార్థినిలు అందరూ చదివి పదవ తరగతి లో జిపి 10/10 మార్కులు సాధించాలని కోరారు. మాకు బోధించడానికి ఇంగ్లీష్ మాస్టర్ లేరని విద్యార్థినీలు కోరగా వెంటనే ఇంగ్లీష్ టీచర్ ని నియమించేందుకు ఏర్పాట్లు చేస్తానని ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ అన్నారు. అశ్వరావుపేట మండలం నల్లబాడు జిపిఎస్లో పిల్లలకు చదువులు చెప్పట్లేదని, మధ్యాహ్న భోజనం మెను సరిగ్గా నిబంధనలు పాటించటం లేదని, టీచర్లు వచ్చి సొంత పనుల మీద వెళ్ళిపోతున్నారని కొంతమంది ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఏపీవో జనరల్ దేవిడ్రాజు అనంతారం హెచ్ఎం సరోజినీ ని నల్లబాడు జిపిఎస్ పరిస్థితి ఏంటి అని అడిగారు. అందుకు ఎక్కువ టైం లో సెలవులు పెడుతున్నారని దానివల్ల పిల్లలకు బోధన సరిగా ఇవ్వలేకపోతున్నారని తెలిపారు. దీంతో నల్లబాడు జిపిఎస్ హెచ్ఎం కోటేశ్వరావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ డిఇ బాపనయ్య, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, హెచ్ఎం సరోజినీ, వార్డెన్ బాపనమ్మ, టీచర్లు దసరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిపల్లి సూరిబాబు, పాయం శివ ఆజ్మీర లక్ష్మయ్య, ఆరిపల్లి ప్రభాకర్, కొప్పుల సత్యనారాయణ, మాలోత్ రాజు, అజ్మీర్ వెంకన్న బాబు, బుక్య ప్రసాద్, అజ్మీర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మీర్పేట్ లో ముగ్గుల పోటీలు: విజేతలకు బహుమతులు

బాలాపూర్, జనవరి 4 (నిఘా న్యూస్): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు మీర్పేట్ కేంద్రంలో నిర్వహించారు. ఈ రంగవల్లులు పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సృజనాత్మక రంగవల్లులు వేశారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా, శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ట్రస్ట్ చైర్మెన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు శ్రీరామ చంద్ర మూర్తి గుప్తాలు పరిశీలించి ఆకర్షణీయమైన ముగ్గులను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి గుండ్ల వాణీ ప్రసాద్, రెండవ బహుమతి సింధు ప్రియ, మూడవ బహుమతి శుభ, నాలుగు, ఐదులను పోల మేఘన, రేణుకలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు గంధే వనజ, ప్రధాన కార్యదర్శి అలంపల్లి ధనలక్ష్మి, కోశాధికారి కొండూరి పరమేశ్వరి, పోల మౌనిక, గౌరు సరిత, గంధం విజయలక్ష్మి, వలకొండ పద్మ, అన్నారం నిర్మల, కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచన ప్రేమ్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఉప్పల రవీందర్ గుప్తా, కోశాధికారి గుడిపాటి శ్యామ్ ప్రసాద్ గుప్తా, శుభ కుమార్ గుప్తా, వలకొండ నాగ శంకర్ గుప్తా, పబ్బ రాజు గుప్తా, కొక్కొండ లక్ష్మణ్ గుప్తా, అన్నారం సురేష్ గుప్తా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు

ఖమ్మం, జనవరి 4 (నిఘా న్యూస్): పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ సాహెబ్, యాస వెంకటేశ్వరరావు, పిల్లెల రామ లక్ష్మయ్య, బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నల్లగొండ రీజియన్ లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు,సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని,మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను, కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, నాయకులు దొడ్డా నగేష్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ బైక్స్ గోదాం లో భారీ అగ్నిప్రమాదం

సుమారు 10 కోట్ల విలువైన బైక్ లు దగ్ధం అగ్ని ప్రమాదంపై అనుమానాలు

బోడుప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రామకృష్ణ నగర్ వర్స్ గ్లోబల్ ట్రెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎలక్ట్రికల్ బైక్ గోదాం లో శనివారం ఘోర అగ్ని ప్రమాదం జరిగినది. ఎలక్ట్రికల్ బైక్ లు, విడి భాగాలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానిక ప్రజలు ప్రాణ భయంతో పరుగులు తీశారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోయినా పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం జరిగింది. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ కమిషనర్ రామలింగం, మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని గోదామును పరిశీలించారు. ప్రమాదవశాత్తు చెలరేగిన మంటల్లో వాణిజ్య సముదాయం దగ్ధమైనట్లు అధికారులు వెల్లడించారు. అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. జనావాసాల మధ్య గోదాంలు ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరంటే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని రామకృష్ణ నగర్ లో రెసిడెన్షియల్ అనుమతి తీసుకుని కమర్షియల్ నిర్మాణాలు భారీగా జరిగాయి. అక్రమ నిర్మాణాలపై కాలనీవాసులు పలుమార్లు కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఇలాంటి స్పందన లేదన్నారు. అనుమతులు లేకుండా కాలనీలో భారీ గోదాములు, పెట్రోల్ ట్యాంకర్ల నిలపడంతో అగ్ని ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగితే బాధ్యులు ఎవరని అధికారులను స్థానికులు ప్రశ్నించారు.

అన్ని వ్యాధులకు యోగ సరైన ఔషధం: శ్రీనివాస్

బిక్కవోలు, జనవరి 4 (నిఘా న్యూస్): బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాకులు అల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద మానవతా యోగ, ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా రెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ వ్యవస్థాకులు అల్లూరి శ్రీనివాస యోగ వాలంటీర్స్ అన్ని గ్రామాలకు సరైన వైద్యాన్ని, ఆరోగ్య జీవన విధానాన్ని అందించి, హెూమియోపతి యోగాలను అందుబాటులోనికి తీసుకోని వచ్చి, వైద్యంతో పాటు ప్రజలలో ఆరోగ్య చైతన్యం, అవగాహన కల్పించి అందరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా గత 32 ఏళ్ళుగా నిర్విరామంగా కృషి చేస్తూ దేశ వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు కొన సాగించారు. యోగ తో మొదలు చేసి ఎన్నో రుగ్మతలతో భాదలు పడే వారికి యోగ సరైన ఔషధం అని మానవతా శ్రీనివాస్ అన్ని గ్రామాలకు యోగ థెరపీ అందచేస్తున్నారని తెలిపారు. బలభద్రపురంలో రోగులకు ప్రాణాయామలు, మెడిటేషన్ ఆసనాలు చేయించారు. కీళ్లనొప్పులు, మధుమేహం (షుగర్), బీపీ, ఆస్తమా,ఫిట్స్, పక్షవాతం, కాన్సర్, స్త్రీలవ్యాధులు, పిల్లలలో బుద్ధి మాంధ్యం వంటి అన్నిరకాల వ్యాధులకు నిపుణులైన హెూమియోపతి వైద్యులు డాక్టర్ సత్య భవాని చికిత్స అందించారని, ప్రతి ఒక్కరు యోగ సాధన చేయుట ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని యోగ క్యాలెండరు అందరికి అందచేశారు. ప్రతిరోజు ధ్యానం యోగ సాధన క్రమశిక్షణతో తగిన ప్రకృతి చికిత్సలు పాటిస్తే అన్ని రకాల రుగ్మతలకు గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చునన్నారు. యోగ సాధన, ఆరోగ్యము ఇవ్వాలని, భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని, ఆరోగ్య జీవన విధానం ద్వారా, నిత్యా యోగ సాధన ద్వారా అందరూ ఆరోగ్యం పొందగలరని మానవతా యోగ టీచర్ సుజాత తెలిపారు.150 మంది రోగులకు ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, సంస్కార విద్య గూర్చి విపులంగా శ్రీనివాస్ చౌదరి వివరించారు.

మూసి వంతెనను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది

ఘట్ కేసర్, జనవరి 4 (నిఘా న్యూస్): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప సింగారం గ్రామం నుండి హయత్ నగర్ మండల్ గౌరవెల్లి గ్రామానికి వెళ్లే మూసి వంతెనను మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి పరిశీలించారు. ఈ వంత నిర్మాణాన్ని చేపట్టి దాదాపు 20 సంవత్సరాలు కావస్తుంది. నాటి నుండి నేటి వరకు ఈ వంతెనపై ఎలాంటి మరమ్మతులు చేయలేదని ఇప్పుడైన మున్సిపాలిటీ అధ్వర్యంలో రోడ్డు మార్గాన మరమ్మతులు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అధికారులను కోరారు. నిత్యం ఈ రోడ్డు మార్గాన వేలాది వాహనాలు నడుస్తున్నందున రాకపోకలకు ఈ గుంతల ద్వారా అంతరాయం కలుగుతుందని సుధీర్ రెడ్డి తెలిపారు. దీంతో చైర్మన్ కొండల్ రెడ్డి, మున్సిపల్ ఏఈ మహిపాల్ తో మాట్లాడుతూ వీలైనంత త్వరలో మరమ్మతులు చేపట్టి రోడ్డు బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, నాయకులు అకిటి బాల్ రెడ్డి అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహార్ వీరుల పోరాటం మరువ లేనిది

వలిగొండ, జనవరి 4 (నిఘా న్యూస్): హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ మహర్ యుద్ధ వీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న మాట్లాడుతూ బీమా కోరేగాం యుద్ధం జనవరి ఒకటవ తేదీన 1818 సంవత్సరంలో ఐదు వందల మహార్ సైన్యం 28 వేల మంది పీష్వా సైన్యంపై చేసిన యుద్ధంలో మహార్ సైనికులు విజయం సాధించిన సందర్భంగా మహారాష్ట్ర పూణే నగరంలో భీమా నది ఒడ్డున నిర్మించిన మహార్ యుద్ధ వీరుల ద్వారా అంటరాని కులాలకు విద్య అభ్యసించే అవకాశం, అంటరాని జాతులకు మానవ హక్కులు పొందే అవకాశం లభించింది. మహార్ వీరుల పోరాటాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు నారమళ్ళ నరసింహ, పెరుమాండ్ల యాదగిరి, బోడ విజయ్ కుమార్, సమతా సైనికల్ మార్షల్ ఆర్.పవన్ కుమార్, కూచిమల్ల నాగేష్, వి.బాబు రావు, ఎన్.రత్నయ్య, ప్రశాంత్, ఎన్.ఎల్లేష్ వి.ప్రణయ్, వి.అశోక్, కె.వెంకటేష్, డి.రామచందర్, కె.శేఖర్, ఎం.రామచందర్, డి.లింగయ్య, పి.బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన మేడ్చల్ కాంగ్రెస్ నేతలు

మేడ్చల్, జనవరి 4 (నిఘా న్యూస్): ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు 23 కిలోమీటర్ల మేర మెట్రో రైలు పొడిగింపుపై మేడ్చల్ మున్సిపల్ మండల, పట్టణ కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మేడ్చల్, గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదేవిధంగా దాదాపు 23 కిలోమీటర్ల మేర ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో రైలు పొడగింపుపై కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ ప్రజల చిరకాల వాంఛ అయిన మెట్రో రైలు పొడగింపు పై హర్షం వ్యక్తం చేశారు. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు మెట్రో రైల్ ఏర్పాటు వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉందని, మేడ్చల్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మండల అధ్యక్షులు రమణారెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్ సాయి పేట శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పోచయ్య, బాల్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,వరదా రెడ్డి, చాపరాజు, మురళీ,కరుణాకర్ రెడ్డి, వేముల రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘానికి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కర్రోల్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మెండ రఘువరన్ లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్

-మల్లాపూర్, జనవరి 4 (నిఘా న్యూస్):

ఉచిత హోమియో వైద్య శిబిరం

బిక్కవోలు, జనవరి 4 (నిఘా న్యూస్): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద రెడ్డి సంఘం ఆధ్వర్యంలో హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు కొవ్వూరు సతీష్ రెడ్డి బలబద్రపురం రెడ్డి సంఘం అధ్యక్షులు ఎస్.రామారెడ్డి గ్రామ టిడిపి అధ్యక్షులు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమియో వైద్యం పురాతన వైద్యమని హోమియో వైద్యం ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని కనుక కనుక ప్రతి ఒక్కరు హోమియో వైద్యాన్ని అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని పొందాలని ఇటువంటి సేవలు అందిస్తున్న రెడ్డి సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనంద్ రెడ్డి సభ్యుల సుజాత వీర రాఘవరెడ్డి గంగారెడ్డి స్టూడియో అమిరెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ను ఆవిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే

చౌటుప్పల్, డిసెంబర్ 4 (నిఘా న్యూస్): చౌటుప్పల్ పురపాలక సంఘం 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ- భాస్కర్ ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండరు మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు మంచిగా పండాలని నియోజకవర్గంలోని ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండాలని గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు మూసివేసే విధంగా ప్రజలలో చైతన్యం తేవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల పురపాలక సంఘం18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజసత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా గురుస్వామి నాయకులు కాసోజు లింగాచారి కాసోజు గోవర్ధనచారి సుక్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ నబీ హత్యకు పాత కక్షలే కారణం

గంటల వ్యవధిలోనే హత్య కేసును ఛేదించిన పోలీసులు

ఉప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): రామంతాపూర్ లో శుక్రవారం సాయత్రం జరిగిన హత్య కేసును ఉప్పల్ పోలీస్ లు కొన్ని గంటల్లోనే ఛేదించారు. పోలీసుల కథనం ప్రకారం హత్యకు గురైన మహమ్మద్ నబీ 2023 సంవత్సరంలో జాకీర్ హుస్సేన్ అనే వ్యక్తిని హత్య చేశాడు. దానికి ప్రతీకారంగా జాకీర్ హుస్సేన్ తమ్ముని కొడుకు రెహమాన్ ఏసీ మెకానిక, స్నేహితులు షోహెబ్ కద్రి (గేమ్ పాయింట్ లో క్యాషియర్), నర్సింగ్ (బైక్ మెకానిక్) కలిసి పన్నాగం పన్ని మహమ్మద్ నబీని కిరాతకంగా కత్తులతో, బండరాళ్లతో బాలకృష్ణ నగర్ మూసీ పరీవాహక ప్రాంతాల్లో హత్య చేసి మృతదేహాన్ని పడేసి పరారయ్యారు. ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది సీసీ కెమెరాల ఆధారంగా శనివారం రెహమాన్, షాహెబ్ కద్రి నర్సింగ్ ను అంబర్పేట్ లో పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి విచారించారు. జాకీర్ హుస్సేన్ ను చంపినందుకే కక్షతో మహమ్మద్ నబీని హత్య చేశామని ఒప్పుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపారు.

తడి పొడి చెత్తను స్వచ్ఛ ఆటోలలోనే తరలించాలి



బాలాపూర్, జనవరి 4 (నిఘా న్యూస్): తడి పొడి చెత్త వేరువేరుగా చేసి స్వచ్ఛ ఆటోలోని మాత్రమే తరలించాలని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని శానిటరీ సిబ్బందిని కమిషనర్ సరస్వతి ఆదేశించారు. శనివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కార్పొరేషన్ లోని వివిధ డివిజన్లలో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. నాదర్గుల్ లో ఏబిసి సెంటర్ ను పరిశీలించి కుక్కల నియంత్రణకు సంబంధించిన ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. కుక్కలకు వేయవలసిన వ్యాక్సినేషన్ కుక్కలకు ఎలాంటి ఆహారం వేస్తున్నారో పరిశీలించారు. కుక్కల నియంత్రణ ఆపరేషన్ సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటుకు రెఫర్ చేయకూడదు

పలమనేరు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే ఆదేశం

పలమనేరు, జనవరి 4 (నిఘా న్యూస్): పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఇకమీదట రెఫెరల్ కేసులు పూర్తిగా తగ్గించి స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి సూచించారు. పలమనేరు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి, కమిటీ మెంబర్లుగా నాగరాజు, సుధాకర్, ప్రైవేట్ వైద్యులు సుబ్రహ్మణ్యం, చంద్రకళ లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలమనేరు ప్రాంతంలోని ప్రజలందరి ఆరోగ్యాన్ని పరిరక్షించే

విధంగా ఎక్కడ అసౌకర్యం కలగకుండా సేవలందేందుకు ఏమైనా అవసరాలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్,సిబ్బంది కొరత, మౌళిక సదుపాయాలు, పారిశుద్ధ్య సిబ్బంది వేతనాలు తదితర సమస్యలను వైద్యాధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు నూతనంగా ఎంపికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఆసుపత్రి సూపరిండెంట్ మమతా రాణి, ఆర్ ఎం ఓ శారదా దేవి,మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్. వి.బాలాజీ, బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్తను తొలగించి ముగ్గులు వేసిన సిబ్బంది

మేడ్చల్, జనవరి 4 (నిఘా న్యూస్): రోడ్ల పక్కన చెత్త వెయ్యొద్దు అంటూ మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరు వార్డ్ కార్యాలయం సిబ్బంది వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పూడూరు లోని అంబేద్కర్ విగ్రహం నుండి పూడూరు చౌరస్తా రోడ్డుకు, అదేవిధంగా వెంకట్ రాజ్ ఫంక్షన్ ఆల్ నుండి ఆప్టర్ కంపెనీ వరకు, మల్లన్న గుడి నుండి ఎర్ర చెరువు వరకు రోడ్డుకు ఇరువైపులా చెత్త వెయ్యరాదు అంటూ రెండు చేతులు జోడించి ప్రజలను కోరారు. ఇదేవిధంగా చెత్త వేసిన ప్రాంతాలను శుభ్రం చేసి ఆ ప్రాంతంలో ముగ్గులు వేసి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా రోడ్డుకి ఇరువైపులా చెత్త వేస్తే రెండు వేల రూపాయల జరిమానా, ఇంటి నల్ల కనెక్షన్ తొలగిస్తామంటూ హెచ్చరించారు. అయితే కిరాయికి ఉన్నవాళ్లు చెత్త వేస్తే ఆ ఇంటి యజమాని పై చర్యలు తీసుకుంటామని, రోడ్డు కు ఇరువైపులా చెత్త వేయకుండా ఇంటి యజమానులే కిరాయి ఉన్నవారికి అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బంది సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని వార్డులలో నిర్వహిస్తే ప్రజల్లో

అవగాహన కలిగే అవకాశం ఉంటుందని, వినూత్న కార్యక్రమాలు చేపట్టిన పూడూరు వార్డు కార్యాలయ సిబ్బందిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జవాన్ మహేందర్,పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మయ్య, సాయిలు,నవీన్,పద్మ,సుశీల,వెంకటమ్మ,లక్ష్మీ,చెర్వయ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న ఖమ్మంలో..

లక్ష డప్పులు, వెయ్యి మంది కళాకారుల ప్రదర్శన

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ

మధిర, జనవరి 4 (నిఘా న్యూస్): వర్గీకరణ సాధించే దిశగా తుది ఘట్టంగా ఫిబ్రవరి 7న ఖమ్మంలో లక్ష డప్పులు, వెయ్యి మంది కళాకారుల గొంతులతో దండోరా ప్రదర్శన,సభ ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ తెలిపారు. శనివారం ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజ అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న సునీల్ మాదిగ మాట్లాడుతూ,గత ముప్పై సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ ఉద్యమం ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయాన్ని సాధించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. వెయ్యి మంది కళాకారులు లక్ష మంది డప్పు కళాకారులు ఫిబ్రవరి 7న ఖమ్మంలో మహాకళా ప్రదర్శన నిర్వహిస్తామని ఈ ప్రదర్శనలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు.ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి డప్పు భుజాన వేసుకొని వచ్చి మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ,తెల్లూరి రాజా రత్నం మాదిగ, గట్టి గుండె కిషోర్ మాదిగ,కుక్కల బాబు మాదిగ,చితిరాల జోసెఫ్ మాదిగ, గట్టి గుండె వెంకట్ మాదిగ,కోట జోసెఫ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

మహార్ వీరుల పోరాటం మరువ లేనిది

వలిగొండ, జనవరి 4 (నిఘా న్యూస్): హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ మహార్ యుద్ధ వీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న మాట్లాడుతూ బీమా కోరేగాం యుద్ధం జనవరి ఒకటవ తేదీన 1818 సంవత్సరంలో ఐదు వందల మహార్ సైన్యం 28 వేల మంది పీష్వా సైన్యంపై చేసిన యుద్ధంలో మహార్ సైనికులు విజయం సాధించిన సందర్భంగా మహారాష్ట్ర పూణే నగరంలో భీమా నది ఒడ్డున నిర్మించిన మహార్ యుద్ధ వీరుల ద్వారా అంటరాని కులాలకు విద్య అభ్యసించే అవకాశం, అంటరాని జాతులకు మానవ హక్కులు పొందే అవకాశం లభించింది. మహార్ వీరుల పోరాటాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు నారమళ్ళ నరసింహ, పెరుమాండ్ల యాదగిరి, బోడ విజయ్ కుమార్, సమతా సైనికల్ మార్షల్ ఆర్.పవన్ కుమార్, కూచిమల్ల నాగేష్, వి.బాబు రావు, ఎన్.రత్నయ్య, ప్రశాంత్, ఎన్.ఎల్లేష్ వి.ప్రణయ్, వి.అశోక్, కె.వెంకటేష్, డి.రామచందర్, కె.శేఖర్,

ఎం.రామచందర్, డి.లింగయ్య, పి.బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్ర బిసి, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్

సంగారెడ్డి, జనవరి 4 (నిఘా న్యూస్): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు, అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు-భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్డు భద్రతా మాసోత్సవాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డిలో జిల్లా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో రెవెన్యూ, పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు మరియు పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలిసి కొన్ని కీలక చర్యలు చేపట్టాలని తెలిపారు. ముక్యంగా బ్లాక్ ప్రమాదాలలో గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉంచడం, రవాణా పోలీస్ విద్య, పంచాయతీ రాజ్ వంటి శాఖల మధ్య సమన్వయం ద్వారా రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించాలన్నారుస్పాట్ల గుర్తించాలని తెలిపారు. ప్రమాదాలకు అధికంగా గురయ్యే ప్రాంతాలను గుర్తించి, నిరోధక చర్యలు చేపట్టలన్నారు. సిఎస్ఆర్

నిధుల వినియోగం పై దృష్టి పెట్టాలని,పోలీస్ శాఖకు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మోటార్ బైకులు అందించడం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వాహన దారులు హెల్మెట్ ధరించడం, స్కూల్స్ కాలేజీల వద్ద ట్రాఫిక్ నియమాలను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ర్యాలీలు ర్యాలీలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీల చేపట్టాలని సూచించారు. పాఠశాలలలో పిల్లలకు రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లురూ క్రాంతి అధికారులకు తగిన సూచనల చేశారు. జనవరి నెలంతా రోడ్డు భద్రతా కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి (రెవెన్యూ), అదనపు ఎస్పీ సంజీవరావు, జిల్లా రవాణా శాఖ అధికారి ఎం.అరుణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నల్లకుంట డివిజన్ లోని టిఆర్టి క్వార్టర్స్ విఎన్ఆర్ రెసిడెన్సీలో పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను జిహెచ్ఎంసి

అంబర్ పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం కూల్చివేశారు. ఈ అపార్ట్ మెంట్ లోని పార్కింగ్ స్థలంలో బిల్డర్ వాచ్మెన్ కోసం నిబంధనలకు విరుద్ధంగా గదిని నిర్మించారు. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యలు శనివారం అపార్ట్మెంట్ ను సందర్శించి పార్కింగ్ స్థలంలో నిర్మించిన గదిని పోలీస్ బందోబస్తు సిబ్బందితో కూల్చి వేశారు.

-అంబర్ పేట, జనవరి 4 (నిఘా న్యూస్):

ఓయో హోటల్లో పేకాట రాయుళ్ల అరెస్ట్

రూ.46,690 వేల నగదు, 13 సెల్ ఫోన్లు స్వాధీనం

కాచిగూడ, జనవరి 4 (నిఘా న్యూస్): కాచిగూడ పోలీస్ స్టేషన్ కు కూతబెట్టి దూరంలో ఉన్న ఓయో హోటల్లో పేకాట ఆడుతున్న పదిమంది పేకాట రాయుళ్లను ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారి నుండి రూ.46,690 నగదు, 13 సెల్ ఫోన్లు, రెండు సెట్ల కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాచిగూడ కుమార్ థియేటర్ పక్కన ఉన్న ఓయో(మహారాజా) హోటల్లో శుక్రవారం రాత్రి కొందరు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్ గదిలో పేకాట ఆడుతున్న ఎండి హర్షద్ అహ్మద్, సుల్తాన్ మహిమ, మూర్తుజా, నందీష్, బేగ్, రిజ్వాన్, హకీమ్, ఆజం, మీర్జా అహ్మద్, సయ్యద్ మొయినుద్దీన్ లతో పాటు మేనేజర్ ఆకాష్ అరెస్టు చేశారు. అదేవిధంగా హోటల్ యజమాని రాజేష్ పై కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన వారిని తదుపరి దర్యాప్తు నిమిత్తం టాస్క్ ఫోర్స్ అధికారులు కాచిగూడ పోలీసులకు అప్పగించారు. కేసును కాచిగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

బెల్లంకొండ, జనవరి 4 (నిఘా న్యూస్): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తెదేపా రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్ బెల్లంకొండ సర్పంచ్ గడ్డిపర్తి జ్యోతిసముద్రం మండల విద్యాశాఖ అధికారి బాలసుందర్ రావుతో కలిసి ప్రారంభించారు. ముందుగా కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థులతో కాసేపు ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అవస్య కతను విద్యార్థులకు తెలియపరిచారు. ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మంచిక చదివి గ్రామాన్ని కళాశాలను అధ్యపుకులను మంచి పేరు ప్రతిష్టలను తేవాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులను స్వయంగా వడ్డించి వారితో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి ఉమాదేవి, జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్.శాంతి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గడువులోగా.. తుడా టవర్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య

తిరుపతి, జనవరి 4 (నిఘా న్యూస్): తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణం పనులు గడువు లోపు పూర్తి చేయాలని తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం తుడ కార్యాలయంలో టవర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడ టవర్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఫిబ్రవరి లోపు మోడల్ ప్లాన్, ఎగ్జిబిషన్ స్టాల్ నిర్మాణ పనులు పూర్తి చేస్తే వేలం నిర్వహించేందుకు వీలుంటుందని అన్నారు. ఆదిశగా అధికారులు అందరూ నిత్యం పనుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో సెక్రటరీ వెంకట నారాయణ, కృష్ణా రెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, నిర్మాణ సంస్థ ప్రతినిధి సునీల్, తదితరులు ఉన్నారు.

వాల్మీకులను షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ)గా గుర్తించండి

కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

న్యూఢిల్లీ, జనవరి 4 (నిఘా న్యూస్): వాల్మీకులు తీవ్రమైన కష్టాలు, సామాజిక-ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా ఎస్టీ కేటగిరీ కింద చేర్చడం ఎంతో అవసరమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కు విన్నవించారు. ఢిల్లీలో శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను ఆయన ఇంట్లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి వాల్మీకులను ఎస్‌టీలుగా గుర్తించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారని, అయితే, 2018లో, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, ఎస్సీ ఎస్టీ కమిషన్‌లు ఎనిమిది ప్రశ్నలను లేవనెత్తారాని, వివరణ కోసం ప్రతిపాదనను తిరిగి ఇచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం అదే సంవత్సరంలో ప్రతిపాదనను సక్రమంగా సవరించి తిరిగి సమర్పించిందని ఎంపీ శబరి వివరించారు. ఇటీవల ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతంలో వాల్మీకుల పునరుద్ధరణ లక్ష్యంగా తీర్మానం చేసిందన్నారు. ఈ సమస్య పరిష్కారంలో జాప్యం వాల్మీకి సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిందని,సవరించిన ప్రతిపాదన తక్షణమే అవసరమైన వివరణలతో సమర్పించబడిందని, వీలైనంత త్వరగా ఆమోదం కోసం పార్లమెంట్‌లో సమర్పించబడుతుందని నిర్ధారించుకోవడం అత్యవసరమని,సమ్మిళిత పాలనను నిర్ధారించడంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వం దార్శనికతతో ప్రేరణ పొందామని శబరి పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత

కేఎల్ఆర్ తో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

మహేశ్వరం, జనవరి 4 (నిఘా న్యూస్): వచ్చే స్థానిక సంస్థల (పంచాయతీ) ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తామని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నివాసంలో లక్ష్మారెడ్డి సహా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీప భాస్కర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి నేతలు పార్టీ పదవులు, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, గెలిచే అంశాలపై చర్చించారు. మహేశ్వరం నియోజకవర్గంలో బూత్ స్థాయిలో కమిటీలు, ఇన్ఛార్జీలు, గ్రామ పార్టీ పెద్దల సమన్వయం, పార్టీలో చేరికలు, కొత్త, పాత వారి మధ్య సమన్వయ కమిటీలను వేసినట్లు పిసిసి అధ్యక్షుడి దృష్టికి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తీసుకెళ్లారు. పార్టీ సహా అనుబంధ కమిటీలను త్వరగా పూర్తి చేసి నాయకత్వాన్ని పల్లె, డివిజన్, మండల, జిల్లా స్థాయిలో బలోపేతం చేయాలని కె ఎల్ ఆర్ కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా వారియర్స్ ను వినియోగించుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సహా కె.ఎల్.ఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

పెద్ద చెరువు కట్టకు ఫెన్సింగ్ పనులు ప్రారంభం

కోటి 80లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

బాలాపూర్, జనవరి 4 (నిఘా న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11డివిజన్‌లోని పెద్ద చెరువు కట్ట ఫెన్సింగ్, క్రీడా ప్రాంగణ అభివృద్ధి కోసం రూ.ఒక కోటి 80లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పనులను నెలరోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కనేషనర్ జ్ఞానేశ్వర్, టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ఇస్తే...

కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు

- మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాలు మంజూరు
- ఎనిమిది కోట్లతో మధురాపురం రహదారి పనులు ప్రారంభించిన మంత్రి సీతక్క

షాద్‌నగర్, జనవరి 4(నిఘా న్యూస్): మహిళలు ఇంటిని చక్కదిద్దడమే కాదు, అవకాశం ఇస్తే దేశాన్ని కూడా చక్కగా దిద్దుతారు. అందుకే మహిళా శక్తిని ప్రోత్సహించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకే ప్రాధాన్యత నిస్తూ పాలనను ముందుకు నడుపుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. ఫరూక్ నగర్ మండలం మదరాపురం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. గ్రామంలో కమ్మదనం - మధురాపూర్, శేరిగూడ వరకు గ్రామాల మధ్య రూ.8కోట్లతో రెండు లైన్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆమె, నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనం, మహిళా సమాఖ్య భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ పరిధిలోని మహిళా సంఘాలకు 50 కోట్ల రూపాయల చెక్కును అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజాన్ని బాగు చేసే శక్తి మహిళలకే ఉందని ఆమె పేర్కొన్నారు. అందుకే మహిళల కోసం ఉచిత బస్సు ఏర్పాటు చేయడమే కాకుండా 500 కే గ్యాస్, ఉచిత విద్యుత్ వంటి పథకాలను తీసుకు వచ్చారని ఆమె అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తే బీఆర్ఎస్ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకోవడమే కాకుండా మహిళల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. మహిళా శక్తిని వెలికి తీయడంలో భాగంగా 15రకాల వ్యాపారాలను ప్రభుత్వం రూపొందించిందని, దీనికి వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళా క్యాంటిన్లు, మహిళా కుట్టుమిషన్లు, మహిళా ఈవెంట్లు, పిల్లల స్కూల్ యూనిఫామ్‌లు తయారు చేసే బాధ్యత, 32జిల్లాలలో చేపల వృత్తి వృత్తిలో ఉన్న వారికి పది లక్షల రుణం ఆరు లక్షల మాఫీతో అందించడం వంటివి మాత్రమే కాకుండా 32 జిల్లాలలో 150బస్సులు మహిళలు నడుపుకునేందుకు వీలుగా ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా చేపల వృత్తిలో ఉన్న వారికి చేపలను సరఫరా చేసేందుకు వాహనాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహాన్ని ఉపయోగించుకొని మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై మంత్రి సీతక్క ప్రశంసలు వర్షం కురిపించారు. నియోజకవర్గం ప్రగతి కోసం

శంకరన్న నిరంతరం శ్రమిస్తున్నారని, ఏ అవసరం ఉన్న తన దగ్గరికి వచ్చి వినతి పత్రాలు ఇచ్చి నిధులు అడుగుతాడని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే మధురాపూర్ అభివృద్ధికి నిధులు కేటాయించానని తెలిపారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలో రహదారులు, ఇతర అభివృద్ధి తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తాను అడిగిన వెంటనే కాదనకుండా ప్రగతికి సహకరించిన సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులను అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని, షాద్ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, భార్గవ్ కుమార్ రెడ్డి, అగ్గనూర్ విశ్వం, బస్వం, కొంకళ్ల చెన్నయ్య, మైనార్టీ నేతలు జమృత్ ఖాన్, ఇబ్రహీం, మదురా పూర్ నేతలు బాలరాజు గౌడ్, పుల్లారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, శివారెడ్డి, మధుసూదన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ చేసి...

సస్పెన్షన్‌లో ఉన్న తహసిల్దార్ నరేష్ అరెస్ట్

చందుర్తి సిఐ జి.వెంకటేశ్వర్లు

వేములవాడ, జనవరి 4 (నిఘా న్యూస్): ఓ మహిళకు చెందిన ఎకరం భూమిలో నుండి 36గుంటల భూమిని మరొక వ్యక్తి పేరు మీదకి అక్రమంగా పట్టా చేసిన తాసిల్దార్ నరేష్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించడం జరిగిందని,నరేష్ మూడు కేసులలో ఉన్నాడని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు.సీఐ కథనం ప్రకారం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన సంటి లస్మవ్వకు గ్రామ శివారులో సర్వే నెంబర్ 322/4/1లో ఒక ఎకరం భూమి కలదు.గత 40 సంవత్సరాల నుండి సాగులో ఉన్నారు.భూమి సంబందించిన రైతుబంధు డబ్బులు కూడా వచ్చాయి.గత రైతుబంధు డబ్బులు రాకపోగా, లచ్చుమవ్వ కూతురు ప్రమీల అధికారులను సంప్రదించగా ధరణి పోర్టల్ నందు 40 గుంటలకు బదులు ఆరు గుంటల స్థలం మాత్రమే చూపించడంతో చందుర్తి రెవెన్యూ కార్యాలయంలో విచారణ చేయగా మిగితా 34 గుంటల వ్యవసాయ భూమిని మల్యాల గ్రామానికి చెందిన గోంటి రాజానర్సుపై అప్పటి తహసీల్దార్ నరేష్ అక్రమంగా 2018-19 లో పట్టా మార్పు చేసినట్లు గుర్తించింది. దింతో తన తల్లి లస్మవ్వ పేరుపై ఉన్న ఎకరం భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న గొంటి రాజనర్సు,పట్టా మార్పు చేసిన అప్పటి తాసిల్దార్ నరేష్ తో పాటు అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని లస్మవ్వ కూతురు సంటి ప్రమీల 27 నవంబర్ 2024 న చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇప్పటికే మూడు కేసుల్లో ఉండి సస్పెన్షన్ లో ఉన్న తహసీల్దార్ నరేష్ ని అరెస్ట్ చేసి శనివారం రిమాండ్ కు తరలించారు. పట్టా మార్పు చేయించుకున్న గుంటి రాజనర్సు మృతి చెందినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పట్టా చేసిన గతంలో చందుర్తి మండల తహసీల్దార్ గా పని చేసి రిటైర్ అయిన ఇద్దరిపై రెండు కేసులు, నరేష్ పై మూడు కేసులు నమోదు కావడం జరిగిందన్నారు.

అనురాగ్ రెడ్డి బాయ్స్ హాస్టల్‌లో దారుణ హత్య

అక్రమ సంబంధమే కారణమని అనుమానాలు

మేడిపల్లి, జనవరి 4 (నిఘా న్యూస్): మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ మల్లికార్జున నగర్ లోని అనురాగ్ రెడ్డి బాయ్స్ హాస్టల్‌లో ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ హత్యకు దారితీసింది. జనగాంకు చెందిన మహేందర్ రెడ్డి (38), హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ అనురాగ్ రెడ్డి హాస్టల్‌లో ఉండేవాడు. హాస్టల్ నిర్వాహకురాలు పద్మ (40)కి మహేందర్ రెడ్డికి మధ్య గతంలో గొడవ జరగడంతో హాస్టల్ నుండి మహేందర్ రెడ్డి దూరంగా వెళ్ళిపోయాడు. శుక్రవారం మహేందర్ రెడ్డిని పద్మ హాస్టల్‌కు రమ్మని పిలవడం జరిగింది. గతంలో మిర్యాలగూడెంకు చెందిన కిరణ్ రెడ్డి, మహేందర్ రెడ్డి ఇద్దరు ఇదే హాస్టల్లో ఉంటూ క్యాబ్ నడిపేవారు. ప్రస్తుతం మహేందర్ రెడ్డి హాస్టల్లో నివాసం ఉండడం లేదు. అప్పుడప్పుడు హాస్టల్ కు వచ్చి వెళుతుంటాడని సమాచారం. శనివారం ఉదయం 3.30 గంటలకు హాస్టల్ కు రాగ, అదే హాస్టల్ లో ఉండే కిరణ్ రెడ్డి (35) మహేందర్ రెడ్డిని హత్య చేశాడు. మహేందర్ రెడ్డికి హాస్టల్ నిర్వాహకురాలితో అక్రమ సంబంధం ఉందని సమాచారం. ఈ అక్రమ సంబంధం హత్యకు దారి తీసినట్లు తెలుస్తుంది. ఈ అక్రమ సంబంధం కిరణ్ రెడ్డితో కూడా ఉన్నట్లు తెలుస్తుంది. హాస్టల్ నిర్వాహకురాలు పద్మ, కిరణ్ రెడ్డి పోలీసుల అదుపులో ఉన్నారని సమాచారం. క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి, విచారణ చేసి వివరాలు తెలియజేస్తామని సీఐ గోవింద రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలు పరిశీలించారు. హత్యకు గల కారణం అక్రమ సంబంధమే అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ హాస్టల్ లో ఎప్పుడూ యువకులు మద్యం సేవించి ఏదో ఒక గొడవ పడుతూనే ఉంటారని ఇక్కడ నుండి హాస్టల్ ను తీసివేయాలని స్థానికులు కోరారు.

బెల్టు షాపులపై పోలీసుల మౌనం ఎందుకు..!

మద్యానికి బానిసై నిరుపేదలు బలి

డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్

బాలాపూర్, జనవరి 4 (నిఘా న్యూస్): బెల్టు షాపుల నిర్మూలనకు ఎక్సైజ్, పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర బీఎస్పీ కో ఆర్డినేటర్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ అన్నారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ విధులు నిర్వహించే బండారి సత్యనారాయణ మద్యానికి బానిసై చనిపోయినట్లుగా తెలిసి తన మనసు కలచివేసిందని, నిరుపేద అయిన తన భార్య పిల్లలు దిక్కులేని వారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో బెల్టు షాపులు వెలిసి 24గంటలు విక్రయిస్తూ యువతను,ముఖ్యంగా లేబర్ పనులు చేసుకొనే వారు బలవుతున్నారని అన్నారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ లోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెల్టు షాపులపై సంబంధిత శాఖల నియంత్రణ లేకపోవడంతో కార్మికులు, గ్రామీణ యువత మత్తుకు బానిసలు అవుతున్నారని, దీనికి ఎక్సైజ్ శాఖ పూర్తిగా భాధ్యత వహించాలని అన్నారు. ప్రజాప్రతినిధులుగా మేయర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్లు అభివృద్ధితో మత్తుకు బానిస అవుతున్న యువతను కాపాడుకున్నప్పుడే ప్రజలకు నిజమైన న్యాయం చేసిన వారమవుతామని అన్నారు. బెల్టు షాపులు తొలిగించకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సమస్య చెరేదాక రాష్ట్రవ్యాప్త ఆందోళనలు ఉంటాయని హెచ్చరించారు. ఈ బెల్టు షాప్‌లు నిర్వహించే ఒకరిద్దరి బాగుపడుతారు కానీ, దాని దుష్ప్రభావం వలన గ్రామాల్లో వేలమంది ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బలహీనపడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై అన్ని కులసంఘాలు కూడా తమ గళమెత్తాలని, లేదంటే సమాజానికీ చెడు చేసిన వారమవుతామని అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఆదిభట్ల, మీర్పేట్, బాలాపూర్ పోలీస్ స్టేషన్ల సీఐలు, సంభందిత ఏసీపీలు బెల్టు షాపులను నిర్మూలించే దిశగా కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

త్వరలో శంషాబాద్ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గా లత

శంషాబాద్, జనవరి 4 (నిఘా న్యూస్): శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో త్వరలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు అవుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లతా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ బృందం సభ్యులు వెంకటరమణ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారని తెలిపారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు అన్ని వసతులు సౌకర్యంగా ఉన్నాయని వారు తెలిపారని చెప్పారు. ఇక్కడ పరిశీలించిన అంశాలను నివేదిక రూపంలో సిద్ధం చేసి, సిద్ధం చేసిన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని వెల్లడించారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు అయితే శంషాబాద్ పరిసర ప్రాంతాలలోని కిడ్నీ వ్యాధి బాధితులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కిడ్నీ బాధితులు నగర ఆసుపత్రులకు వెళ్లే ప్రయాణ బాధ తగ్గుతుందని అన్నారు.డయాలసిస్ కేంద్రం ఏర్పాటు ఆవశ్యకత ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు సౌజన్య, ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

వెల్లమ కులస్తులను బీసీల్లో చేర్చాలనడం సిగ్గుచేటు

- అధికారంలో ఉన్నప్పుడు కవిత బీసీలకు చేసిందేమిటి
- బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎం.రాజేశ్వరి

హైదరాబాద్, జనవరి 4 (నిఘా న్యూస్): బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లపాటు కాలంలో ఎమ్మెల్సీ కవితకు బీసీలు గుర్తుకు రాలేదని కానీ అధికారం కోల్పోయాక బీసీల గురించి మాట్లాడడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది బీసీలకు క్యాబినెట్లో చోటు కల్పించారని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్లపాటు కాలంలో శాసనసభకు రెండుసార్లు సాధారణ ఎన్నికలు జరిగితే ఎంతమంది బీసీలకు టికెట్లు కేటాయించారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రజల్లో అత్యధికంగా బీసీలు ఉన్నారని గమనించిన ఎమ్మెల్సీ కవిత రానున్న రోజుల్లో బీసీలదే అధికారం అని గమనించి వెలమ కులస్తులను బీసీలో చేర్చాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ సమావేశంలో సంఘం నేతలు సరోజ అనిత తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ళ ఎర్ర జెండా పాట ఆవిష్కరణ

- శ్యామల పాటలు సమాజ చైతన్య ఊట సెలిమెలు.
- సిపిఐ జాతీయ పూర్వ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి

శేరిలింగంపల్లి, జనవరి 4(నిఘా న్యూస్): ప్రజా ఉద్యమాల నిత్యం గొంతుక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100సంవత్సరాల సంబరాల సందర్భంగా గాయని శ్యామల స్వీయ రచన గానంతో రూపొందించిన వందేళ్ళ ఎర్రజెండా పాట ఆడియో వీడియోలను సిపిఐ జాతీయ పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సిపిఐ జాతీయ నాయకులు సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డితో కలిసి శనివారం సిఆర్ ఫౌండేషన్ కళాక్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ కు చెందిన సింగర్ శ్యామల స్వీయ రచనతో గానంతో వందల పాటలను గైకట్టి ఆమె పాటకు సామాజిక రాజకీయ అంశాలను జోడిస్తూ మార్క్సిజం నూరిపోస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తుందని శ్యామల పాటలు ఊట సెలిమె లాంటివని అన్నారు. పాట ప్రజా ఉద్యమాలకు ఊపిరి నిస్తుందని బ్రిటిష్ ముష్కర పాలన నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు పాటే ఉద్యమాలకు ప్రాణం పోసిందని అన్నారు. పాట ఎల్లప్పుడూ జనం పక్షాన ప్రజా సమస్యలను ఎత్తిచూపుటూ కొత్త వరవడిలో పరుగులు పెట్టించాలని అన్నారు. శ్యామల పార్టీ వందేళ్ళ ఆవిర్భావం వేడుకల జయప్రదం కోసం అనేకవేయ ప్రయాసల కోర్చి పాటను రూపొందించడం అభినందనీయమని అన్నారు. శ్యామలకు పాట రాయడం ఆమెనే పాడడం గొప్ప అంశమని అన్నారు. ఆమె మరిన్ని విప్లవ గేయాలు ఆలపించాలని అభిలాషించారు. పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. పల్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శ్యామల పార్టీ పట్ల నిబద్ధత కలిగి ఎల్లప్పుడు తనదైన శైలిలో పార్టీ గేయాలు అమరవీరుల స్మృతి గీతాలు, సామాజిక చైతన్య పాటలు అందిస్తుందని అన్నారు. శ్యామల ఎంఫిల్ లో గోల్డ్ మెడలిస్టుగా రాణించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నేత సురవరం విజయలక్ష్మి సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్నకేశవ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, కందాల రామకృష్ణ, తెలంగాణ ఉద్యమకారుడు ఆర్ ఎన్.శంకర్ శేర్లింగంపల్లి సిపిఐ నేతలు రామకృష్ణ చందు యాదవ్ సుధాకర్ శివ నారాయణ కొండల్ గోకళాకారులు గోపి సుధాకర్ సురేష్ పద్మావతి రామచందర్ నాగేశ్వరి స్రవంతి లయ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com